భద్రాచలం ప్రసాద నెయ్యి స్వచ్ఛమే



2లో

PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య



3లో

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 304 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- మంగళవారం 29 అక్టోబర్ 2024



## మంత్రి పొంటులేటికి సిఎం రేవంత్ శుభాకాంక్షలు

**హైదరాబాద్,అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు సీఎం తెలిపారు. అలాగే పలువురు మంత్రులు, తోటి ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు శభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో పలు కార్యక్రమాలు చేపట్టారు.

# టాటా-ఎయిర్‌బస్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

● సెయిన్ ప్రధానితో రోడ్ షో ● లక్ష్మీ విలాస్ ప్యాలెస్‌లో ద్వైపాక్షిక భేటీ

**గాంధీనగర్,అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ ఇద్దరూ కలిసి సోమవారం గుజరాత్‌లోని వడోదరలో టాటా-ఎయిర్‌బస్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముందు ఇద్దరూ కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ రోజు (సోమవారం) ఇరుదేశాధి నేతలు చారిత్రాత్మకమైన లక్ష్మీ విలాస్ ప్యాలెస్‌లో ద్వైపాక్షిక భేటీలో పాల్గొననున్నారు. కాగా టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్‌కు చెందిన ఈ ఫెసిలిటీని సైనిక విమానాల తయారీ కోసం ఉపయోగిస్తారు. మన దేశంలో మొట్టమొదటి ప్రైవేటురంగ ఫైనల్ అసెంబ్లీ లైన్ ఇదే కావడం గమనార్హం. ఒప్పందంలో

వివరాలు 2లో



# రేవంత్ పాలనలో రోడ్డెక్కనిది ఎవరు



- 11 నెలల పాలనలో అన్నీ మోసలే
- నిరుద్యోగులకు భృతి లేదు..నియామకాలు లేవు
- ఫీజు రియంబర్స్‌మెంట్..రైతు భరోసా ఏమ్యింది
- ప్రభుత్వం విఫలమై ప్రతిపక్షంపై దాడి చేస్తోంది
- రేవంత్ పాలనపై హరీష్ రావు మండిపాటు

**హైదరాబాద్,అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** రేవంత్ రెడ్డి నీ పాలనలో.. మోసం చేయనిది ఎవర్ని..? రోడ్డు మీదకు తీసుకురానిది ఎవర్ని..? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. అన్ని కోణాల్లో ఈ ప్రభుత్వం విఫలమై దిక్కుతోచక ప్రతిపక్షంపై దాడులు చేస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రజాపాలన తొలగిపోయి.. కాంగ్రెస్ పార్టీ వికృతరూపం బట్టబయలైందని తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. ఈ రాష్ట్రంలోని విద్యార్థులను, నిరుద్యగులు, ఉద్యోగులను మోసం చేశారని అన్నారు. 2 లక్షల ఉద్యోగాలను ఏడాదిలో భర్తీ చేస్తానని చెప్పారు. నిరుద్యోగులకు 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని మాయమాటలు చెప్పి నట్టేట ముంచారు. ఇక కాంగ్రెస్ ఏడాది పాలనకు ఒక్క నెల మిగిలింది. కనీసం 10 శాతం అంటే 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చావా..? నిరుద్యోగులను దగా చేశావు. నిరుద్యోగ భృతిపై అసెంబ్లీలో అడిగితే హామీ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి మోసపు మాటలు మాట్లాడారు. విద్యార్థులకు భరోసా కార్డు ఇస్తా అన్నావు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ఇప్పటి వరకు కూడా నయా పైసా ఇవ్వలేదు. దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కేసీఆర్ మానవీకోణంలో ఆలోచించి కొనసాగించారు. కకాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదు.

వివరాలు 2లో

## 'గగన్‌యాన్' మిషన్‌పై ఇస్రో కీలక అప్‌డేట్



**న్యూఢిల్లీ,అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చైర్మన్ సోమనాథ్ కీలక ప్రకటన చేశారు. అంతరిక్షానికి మినిషిని పంపించే లక్ష్యంగా నిర్దేశించుకున్న మొట్టమొదటి మానవ సహిత మిషన్ 'గగన్‌యాన్' మిషన్‌కు సంబంధించి కీలక అప్‌డేట్ ఇచ్చారు. ముందుగా అనుకున్నట్లు 2025లో కాకుండా.. ఈ మిషన్‌ను 2026లో చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఆల్ ఇండియా రేడియోలో సర్దార్ పటేల్ మెమోరియల్ లెక్చర్ సందర్భంగా సోమనాథ్ ఈ కొత్త షెడ్యూల్‌ను వెల్లడించారు. చంద్రయాన్-3, మిషన్ ఆదిత్య ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించి సరికొత్త చరిత్ర

వివరాలు 2లో



2లో

## రాజ్ పాకాలకు రెండ్రోజుల సమయం ఇవ్వండి

- జన్వాడ ఫామ్‌హౌజ్ కేసులో హైకోర్టులో విచారణ
- విచారణకు హాజరు కాని విజయ్ మద్దూరి
- తన ఫోన్ బదులు మరొకరి ఫోన్ ఇచ్చిన విజయ్
- కేటీఆర్ సతీమణిని విచారించిన పోలీసులు

## నగరంలో నెలరోజుల పాటు ఆంక్షలు

2లో



# మీ బామ్మర్ది పార్టీలో అమ్మాయిలు ఎవరు

● వారి వివరాలు వెంటనే ప్రకటించండి ● తప్పు చేసినా ఇంకా బుకాయింపా ● కెటిఆర్ తీరుపై షబ్బీర్ అలీ మండిపాటు

**హైదరాబాద్,అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** మీ బామ్మర్ది ఫామ్ హౌస్‌లో దొరికిన డ్రగ్స్, లిక్కర్, అమ్మాయిలు, అబ్బాయిల వివరాలు అన్ని బయటపెట్టాలని మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు. జన్వాడలో కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల ఫామ్ హౌస్‌లో జరిగిన రేవ్ పార్టీ ఘటనపై షబ్బీర్ అలీ స్పందించారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. . అడ్డంగా దొరికి కూడా బుకాయించడానికి సిగ్గు, శరం ఉందా కేటీఆర్ అంటూ ఘాటు విమర్శలు చేశారు. ముందుగా కేటీఆర్ నార్కో టెస్ట్ చేయించుకోవాలని షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు. ప్రతి వారం కేటీఆర్ బామ్మర్ది రేవ్ పార్టీ పెడుతున్నారని పోలీసులకు సమాచారం ఉందని.. పక్కా ఇన్ఫర్మేషన్‌తోనే పోలీసులు దాడి చేశారని తెలిపారు. గతంలో జన్వాడ ఫామ్ హౌస్‌కు నాకు సంబంధం లేదు అన్నావ్.. హైడ్రా ఎపిసోడ్‌తో నా దోస్త్ ఫామ్ హౌస్ అన్నావ్.. ఇప్పుడేమో మా బామ్మర్ది ఇల్లు అంటున్నావ్.. కేటీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలేనని విమర్శించారు. పార్టీలో లీటర్ లిక్కర్, 6 బీర్లు మాత్రమే ఉండాలని ఎక్సైజ్ నిబంధనలు ఉన్నాయి. కానీ ఆ పార్టీలో పెద్ద ఎత్తున మద్యం పట్టుబడిందని

వివరాలు 2లో

## రాష్ట్ర రెవెన్యూ శాఖలో ప్రక్షాళన

- డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు బదిలీ





**హైదరాబాద్,అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖలో ప్రక్షాళన ప్రారంభమైంది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టిన రోజు నాడే అక్టోబర్ 28న 70 అధికారులను బదిలీ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.తెలంగాణలో డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు బదిలీ అయ్యారు. 47 మంది డిప్యూటీ, 23 మంది స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 15 జిల్లాల అదనపు కలెక్టర్లు, 4 జిల్లాల డీఆర్వోలు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో మొత్తం 70 మంది డిప్యూటీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేశారు. ఇటీవల రెవెన్యూ సంఘాలు పదోన్నతులు, బదిలీల గురించి ఆ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాయి. ఈ క్రమంలోనే రెవెన్యూ శాఖలో

వివరాలు 2లో

## కాళేశ్వరం డిపిఆర్‌కు కెసిఆర్ ఆమోదం

- విశ్రాంత ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు వెల్లడి



**హైదరాబాద్,అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం డీపీఆర్‌ను అప్పటి సీఎం కేసీఆర్ ఆమోదించినట్లు విచారణ సందర్భంగా విశ్రాంత ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. వెంకటేశ్వర్లు కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించిన అంశాలపై విచారణ సాగింది. ఇందుకు సంబంధించిన దస్త్రాలను కమిషన్‌కు అందించారు. కాళేశ్వరం డిజైన్లను ఫైనల్ చేయమని కేసీఆర్ చెప్పినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. మినిట్స్‌కు సంబంధించిన దస్త్రాలు, మూడు బ్యారేజీల వివరాలను సమర్పించారు. మేడిగడ్డ కుంగుబాటుకు నిర్వహణ లోపమే కారణమా? మూడు బ్యారేజీల్లో నీరు నింపాలని ఎవరు ఆదేశించారని కమిషన్ ప్రశ్నించినట్లు తెలుస్తోంది. దీనికి అప్పటి ప్రభుత్వాధినేత ఆదేశించారని వెంకటేశ్వర్లు బదులిచ్చినట్లు సమాచారం.

## భువనగిరిలో రిమాండ్ ఖైదీ పరార్ ?

**యాదాద్రి భువనగిరి,అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** భువనగిరి సబ్ జైలు రిమాండ్ ఖైదీ భువనగిరి ప్రభుత్వ హాస్పిటల్ నుంచి పరారయ్యాడు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. ఈనెల 17వ తేదీన భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫోక్సో కేసులో మహ్మద్ ఖాజా ఖాన్ అనే వ్యక్తిని జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా భువనగిరి సబ్ జైలుకు తరలించారు. 22వ తేదీన మెడికల్ చెక్ అప్ నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకువెళ్లిన సమయంలో పోలీసుల కళ్లు కప్పి పరారయ్యాడు. పరారైన ఖైదీ విషయం బయటకి రాకుండా జైలు సిబ్బంది జాగ్రత్తపడ్డట్లు సమాచారం. అనంతరం ఖైదీని పట్టుకొని సబ్ జైలుకు తరలించారు.

## మోమోస్ తిని మహిళ మృతి

### - మరో 50మందికి అస్వస్థత

**హైదరాబాద్,అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):**మోమోస్ తిని మహిళ మృతిచెందగా.. సుమారు 50 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన బంజారాహిల్స్ పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. అస్వస్థతకు గురైన వారు వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. బాధితుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నందినగర్, సింగాడకుంట బస్తీ, గౌరీ శంకర్ కాలనీలో శుక్రవారం జరిగిన సంతలో మోమోస్ విక్రయించారు. సింగాడకుంట బస్తీకి చెందిన రేష్మ బేగం (31)తో పాటు ఆమె పిల్లలు, ఆయా బస్తీల్లోని సుమారు 50 మంది వీటిని తిన్నారు. వీరందరికీ శనివారం నుంచి వాంతులు, విరేచనాలు ప్రారంభమయ్యాయి. దీంతో బంజారాహిల్స్ చుట్టుపక్కల ప్రాంతాల్లోని పలు ఆస్పత్రుల్లో చేరారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. మోమోస్ తిన్నవారిలో దాదాపు 10 మంది మైనర్లు ఉన్నారు. రేష్మ బేగం ఆరోగ్య పరిస్థితి విషమించడంతో నిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లే క్రమంలో ఆమె మృతిచెందారు. ఈ సంఘటనపై ఇప్పటికే బాధితులు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో మోమోస్ విక్రయించిన ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధితుల కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయిస్తున్నారు. మోమోస్‌తో పాటు ఇచ్చే మయోనైజ్, మిర్చి చట్నీ కలుషితమై ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

## నగరంలో నెలరోజుల పాటు ఆంక్షలు

**హైదరాబాద్,అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ నగరంలో నెలరోజులపాటు ఆంక్షలు విధిస్తున్నామంటూ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. నగరంలో అశాంతిని సృష్టించడానికి పలు సంస్థలు, పార్టీలు ప్రయత్నిస్తున్నాయని విశ్వసనీయ సమాచారం ఉండటంతో ఆంక్షలు విధిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నవంబర్ 28 సాయంత్రం ఆరు గంటల వరకు నెల రోజులపాటు నగరంలో సభలు, సమావేశాలు, ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలపై నిషేధం విధిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా ఐదుగురికి మించి గుమి కూడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బిఎన్ఎస్ సెక్షన్ 163 (పాత సీఆర్పీసీ 144 సెక్షన్) కింద ఆంక్షలు విధించినట్లు ఆదేశాల్లో వివరించారు. ఇటీవల సికింద్రాబాద్‌లో ముత్యాలమ్మ గుడిపై దాడి ఘటన తర్వాత అల్లర్లు రేగిన సంగతి విదితమే. దీనికి తోడు గ్రూప్-1 విద్యార్థులు, మూసీ నిర్వాసితులు, బెటాలియన్ పోలీసుల వరుస ఆందోళనలతో హైదరాబాద్‌లో పోలీసులకు శాంతిభద్రతల నిర్వహణ సవాలుగా మారింది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ తాజా ఆంక్షలు విధించినట్లు సమాచారం.

## సచివాలయం వద్ద 144 సెక్షన్ అమలు

**హైదరాబాద్,అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సచివాలయపరిధిలో ఆంక్షలు విధించారు. ముట్టడి చర్యలతో అప్రమత్తమైన ప్రభుత్వం ఆంక్షలు విధించింది. సచివాలయ భద్రతా సిబ్బందికి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీఎస్‌వో) పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. సచివాలయం చుట్టూ 2 కి.మీ వరకు 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు. సిబ్బంది కదలికలు, సోషల్ మీడియాపై నిఘా ఉందన్నారు. పోలీసు అధికారులపై రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వాట్సప్ గ్రూపుల నుంచి ఎగ్జిట్ కావాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం, పోలీసు శాఖకు వ్యతిరేకంగా ఎలాంటి పోస్టులు షేర్, లైక్ చేయొద్దన్నారు. తప్పు జరిగితే వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## భద్రాచలం ప్రసాద నెయ్యి స్వచ్ఛమే



**భద్రాచలం,అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):**భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారి నివేదనకు, ప్రసాదాల కోసం వాడే ముడిసరకులు నాణ్యమైనవేనని హైదరాబాద్ ఫుడ్ లేబొరేటరీ నిర్ధరించింది. తిరుమలలో లడ్డూ తయారీకి కల్తీ నెయ్యిని వినియోగించారంటూ వార్తలు వచ్చిన నేపథ్యంలో భద్రాచలం ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎల్ రమాదేవి అప్రమత్తమయ్యారు. భద్రాచలంలో ప్రసాదాల తయారీకి ఉపయోగించే ముడిసరకుల నమూనాలను హైదరాబాద్ ఫుడ్ లేబొరేటరీకి పంపించారు. క్షుణ్నంగా పరిశీలించిన అధికారులు.. ప్రసాదాల తయారీకి ఉపయోగించే నెయ్యి, పప్పు దినుసులు, బియ్యం అన్నీ నాణ్యమైనవేనని నిర్ధరించారు. దేవస్థానానికి నివేదిక అందినట్లు ఈవో రమాదేవి తెలిపారు.

# రేవంత్ పాలనలో రోడ్డెక్కనిది ఎవరు

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థుల బతుకులు ఆగం అవుతుంటే.. నీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగులకు మూడు డీఏలు ఇస్తానని మాటిచ్చావు. పెండింగ్‌లో బిల్లులు క్లియర్ చేస్తా అన్నావు. పీఆర్సీ ప్రకటించి వేతనాలు పెంచుతానని ప్రకటించావు. ఇందులో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదు. పీఆర్సీ ఉలుకే లేదు. ఒక్క డీఏ ఇచ్చి దీపావళి పండుగ జరుపుకోండి అంటున్నారు. ఎన్నికలకు ముందు కేసీఆర్ నిర్ణయించిన డీఏనే ఇప్పుడి స్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 15 డీఏలు ఇచ్చింది. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉండే.. కనీసం మూడు అయినా ఇస్తావు అనుకుంటే.. ఒక్క డీఏతో సర్దిపెడుతున్నావు. పీఆర్సీ ఇవ్వక, ఓపీఎస్ అమలు చేయక, 317 జీవో పరిష్కరించకుండా ఉద్యోగులను మోసం చేశారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేశారు. 6 వేల మంది టీచర్లు పదవీ విరమణ పొందారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌లో వారికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. మూడేండ్లకు నాలుగేండ్లకు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే అది కేవలం రేవంత్ రెడ్డి ప్రభుత్వమే అని హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి వికృతరూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారని అన్నారు. రాష్ట్రంలో 11 నెలల రేవంత్ రెడ్డి పాలన చూస్తే ప్రజా పాలన కాదు ప్రజా పీడనగా కనబడుతుంది. ప్రజా పాలన తొలిగిపోయి కాంగ్రెస్ పార్టీ వికృతరూపం బట్టబయటలైంది. ఏ వర్గానికి తామిచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయింది. సీఎం వికృతరూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారు. రాష్ట్రంలో ఎక్కడా చూసినా ధర్నాలతో అట్టుడికి పోతోందని అన్నారు. దర్నాలు చేస్తున్న వారిని చర్చలకు పిలవొచ్చు కదా..? ఎందుకు చర్చలు జరపడం లేదు. ఎందుకు తిరగబడుతున్నారు. నోటికొచ్చినట్టు మాట్లాడడం మాత్రమే ముఖ్యమంత్రికి తెలుసు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై ఎందుకు దృష్టి పెట్టడం లేదు. హామీలు అమలు చేయమంటే నోటికొచ్చినట్టు తిడుతున్నవ్. ఇది సీఎం వైఖరి అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. ఒక్క పంటకు కూడా రైతు బంధు లేదు. పదిహేను వేలు కాదు కదా..? ఉన్న పదివేలు కూడా రావడం లేదు. చివరకు పంటలు కొనే దిక్కు లేదని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లు జరగడం లేదు. రూ. 7521కు క్వింటాల్ పత్తి కొంటామని మద్దతు ధర ప్రకటించారు. కానీ రైతులు రూ. 5500కు పత్తి అమ్ముకుంటున్న పరిస్థితి. మద్దతు ధర రాకపోతే ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఉలుకుపలుకు లేదు. దిగాలుగా ఉన్న పత్తి రైతుకు.. అండగా నిలవడం లేదు. బోనస్ కాదు కదా.. మద్దతు ధర రావడం లేదు. వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మంలో రైతులు రో÷-డడెక్కితే నీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోందని అన్నారు. కొబ్బరికాయలు కొడుతున్నారు.. కానీ ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదు. చివరకు వరి ధాన్యాన్ని రూ. 1900కు అమ్ముకుంటున్నారు. రైతులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. మక్క రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం లేదు. సోయాబీన్ రైతులను పట్టించుకోవడం లేదు. రైతులను రోడ్డు మీదకు తీసుకొచ్చిన పరిస్థితి కాంగ్రెస్ పాలనలో దాపురించిందని హరీశ్‌రావు తెలిపారు.

# రాజ్ పాకాలకు రెండ్రోజుల సమయం ఇవ్వండి

- జన్వాడ ఫామ్‌హౌజ్ కేసులో హైకోర్టులో విచారణ
- విచారణకు హాజరు కాని విజయ్ మద్దూరి
- తన ఫోన్ బదులు మరొకరి ఫోన్ ఇచ్చిన విజయ్
- కేటీఆర్ సతీమణిని విచారించిన పోలీసులు



**హైదరాబాద్,అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** జన్వాడ ఫామ్ హౌస్ కేసుకు సంబంధించి కేటీఆర్ బామ్మర్ది రాజ్‌పాకాల దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. విచారణకు హాజరయ్యేందుకు రాజ్‌పాకాలకు 2 రోజుల సమయం ఇవ్వాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. జన్వాడ ఫామ్ కేసు విచారణలో ఆధారాలు లభిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసుల తరఫున ఏఏజీ కోర్టుకు తెలపగా.. నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్లాలని న్యాయస్థానం సూచించింది.కాగా, తెలంగాణలో సంచలనం సృష్టించిన జన్వాడ ఫామ్ హౌస్ రేవ్ పార్టీపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల, విజయ్ మద్దూరిని పోలీసులు ఈ కేసులో ఏ1, ఏ2 నిందితులుగా చేర్చారు. ఈ క్రమంలో జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు తనను అక్రమంగా అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారని.. తనను అరెస్ట్ చేయకుండా పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని తెలంగాణ హైకోర్టులో రాజ్ పాకాల లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. పోలీసుల ముందు హాజరయ్యేందుకు రాజ్ పాకాలకు రెండు రోజుల సమయం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. కాగా, జన్వాడ్ ఫామ్ కేసులో కీలక నిందితుడైన రాజ్ పాకాల నివాసం ఓరియన్ విల్లాలో ఆదివారం పోలీసులు సోదాలు చేశారు. అనంతరం పరారీలో ఉన్న రాజ్ పాకాలకు విచారణకు హాజరు కావాలంటూ ఆయన నివాసానికి నోటీసులు అంటించి వెళ్లారు. ఈ క్రమంలోనే రాజ్ పాకాల న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. ఇదిలావుంటే జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ క్రమంలోనే ఫామ్ హౌస్‌లో పార్టీకి హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సతీమణిని పోలీసులు విచారించారు. మరోవైపు.. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న విజయ్ మద్దూరి పోలీసుల దర్యాప్తుకు సహకరించ లేదు. ఆదివారం విచారణకు హాజరైన విజయ్ మద్దూరి.. సోమవారం పోలీసుల దర్యాప్తుకు డుమ్మా కొట్టాడు. జన్వాడ ఫామ్ హౌస్‌లో రైడ్ సమయంలో తన మొబైల్ దాచిపెట్టి మరో మహిళ మొబైల్‌ను విజయ్ మద్దూరి తమకు ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. తన మొబైల్ దొరికితే డ్రగ్స్ లింక్స్ బయటపడతాయన్న భయంతోనే విజయ మద్దూరి వేరే మహిళ ఫోన్ అందజేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దాడుల సమయంలో విజయ్ మద్దూరి సతీమణి ఆయన పక్కనే ఉండగా.. తన సతీమణి నెంబర్ కాకుండా థర్డ్ పర్సన్ నెంబర్‌ను ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. పార్టీలో డబ్బులు కాకుండా కాయిన్స్ రూపంలో పేకాట ఆడినట్లు గుర్తించిన పోలీసులు.. దర్యాప్తులో పేకాట ఆడినట్లు తేలితే మరో కేసు నమోదు చేసే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలుస్తోంది. దాడుల సమయంలో పోలీసుల కంటపడకుండా కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాలా పరార్ అయ్యాడని పోలీసులు తెలిపారు. ఈ కేసులో రాజ్ పాకాలా, విజయ మద్దూరి నోరు మెదిపితే కేసు దర్యాప్తు ముందుకు సాగుతోందంటున్నారు.

## టాటా-ఎయిర్‌బస్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా ఈ ఫెసిలిటీలో మొత్తం 40 విమానాలను తయారు చేస్తారు. ఏవియేషన్ దిగ్గజ కంపెనీ 'ఎయిర్‌బస్' నేరుగా 16 విమానాలను భారత్‌కు అందించనుంది. టాటా-ఎయిర్‌బస్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫెసిలిటీ ప్రారంభంపై కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. సైనిక విమానాల తయారీ కోసం భారతదేశంలో ఏర్పాటు చేసిన మొట్టమొదటి ప్రైవేట్ రంగ ప్లాంట్ ఇదేనని తెలిపింది. "టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ భారత్‌లో 40 విమానాలను తయారు చేసే బాధ్యతలు తీసుకుంటుంది. ఈ ఫెసిలిటీ దేశంలోనే తొలి ప్రైవేట్ సెక్టార్ ఫైనల్ అసెంబ్లీ లైన్‌గా నిలిచింది. తయారీ నుంచి అమరిక వరకు సమస్త వ్యవస్థ ఇక్కడే ఉంటుంది. విమానాలను టెస్టింగ్ చేయడం నుంచి డెలివరీకి అవసరమైన అర్హత ప్రమాణాలను కూడా ఇక్కడే నిర్వహిస్తారు" అని పేర్కొంది. కాగా టాటా కంపెనీలతోపాటు భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ వంటి ప్రముఖ ప్రభుత్వ కంపెనీలతో పాటు ప్రైవేట్ రంగానికి చెందిన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా కంపెనీలు కూడా తమ సహకారాన్ని అందించనున్నాయి. కాగా వడోదరలో ఏర్పాటు చేసిన ఫైనల్ అసెంబ్లీ లైన్‌కు అక్టోబర్ 2022లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. నిర్మాణం పూర్తయ్యి అందుబాటులోకి రావడంతో ఇవాళ ప్రారంభించారు.

## మీ బామ్మర్ది పార్టీలో అమ్మాయిలు ఎవరు

(మొదటి పేజీ తరువాయి)



అన్నారు. చట్టం తెలిసిన వ్యక్తులే తప్పులు చేస్తే పోలీసులు కేసులు పెట్టక పోతే ఏం చేస్తారని నిలదీశారు. జన్వాడ ఫామ్ హౌస్ ఘటనపై త్వరలో వాస్తవాలు అన్ని ప్రజల ముందు పెడతామని స్పష్టం చేశారు. గతంలో జన్వాడ ఫామ్ హౌస్‌పై డ్రోన్ ఎగరేసి వాస్తవాలు బయటపెట్టినందుకు చిన్ని పిట్టి కేసులో ఆ రోజు ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ ప్రభుత్వం జైల్లో పెట్టింది. అండర్ ట్రయల్ ముద్దాయిగా జైల్లో పెట్టి రేవంత్ రెడ్డిని చంపాలని చూశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆనాడు జైల్లో రేవంత్ రెడ్డి హత్యకు కుట్ర చేస్తే.. ప్రజల అతడిని ముఖ్యమంత్రిని చేశారన్నారు. కేటీఆర్ హవాయి చెప్పల్ నుండి హవాయి జహాజ్ వరకు ఎదిగారు. ఈ ఆస్తులన్నీ ఎక్కడి నుండి వచ్చాయో ఆయన ఆస్తులపై ప్రభుత్వం విచారణ చేయాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పోలీసు విచారణలు అన్ని సీఎం క్యాంప్ ఆఫీసులో జరిగాయి.. కేసీఆర్ ఏమైనా జడ్జా అని ప్రశ్నించారు.

## 'గగన్‌యాన్' మిషన్‌పై ఇస్రో కీలక అప్‌డేట్

(మొదటి పేజీ తరువాయి)

ఊపుతో.. తొలిసారిగా మానవులను అంతరిక్షంలోకి పంపే గగన్‌యాన్ యాత్రను చేపట్టేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. నలుగురు వ్యోమగాములను అంతరిక్షంలోకి మూడు రోజుల పాటు పంపి, సురక్షితంగా వారిని భూమిపైకి తేవడమే ఈ మిషన్ లక్ష్యం. ఆగస్టులో చంద్రయాన్-3 విజయవంతం తర్వాత తదుపరి మిషన్ అయిన గగన్‌యాన్ కోసం సిబ్బంది రేయింబవళ్లు చేసిన కృషితో ఈ మిషన్ సిద్ధమవుతున్నట్లు ఇస్రో చీఫ్ ఇటీవలే వెల్లడించారు. గగన్‌యాన్ మిషన్‌లో ఇస్రో వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపనున్నది. ముగ్గురు వ్యోమగాములను దాదాపు 400 కిలోమీటర్ల ఎత్తయిన కక్ష్యలోకి చేర్చి.. తిరిగి వారిని భూమిపైకి తీసుకురావాలని నిర్ణయించింది. ఈ ప్రయోగం మూడు రోజులపాటు జరుగనున్నది. వ్యోమగాములు తిరుగు ప్రయాణంలో సముద్రంపై సురక్షితంగా దిగాల్సి ఉంటుంది. వాస్తవానికి 2022లోనే ప్రాజెక్టు చేపట్టాల్సి ఉండగా.. కరోనా కారణంగా వాయితా పడుతూ వచ్చింది. ఇస్రో చేపట్టిన ఈ మిషన్ విజయవంతమైతే అమెరికా, చైనా, సోవియట్ యూనియన్ తర్వాత ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ అవతరించనున్నది. మరోవైపు రానున్న సంవత్సరాల్లో భారత్ చేపట్టనున్న అంతరిక్ష యాత్రల వివరాలను కూడా సోమనాథ్ వెల్లడించారు. శాంపిల్ రిటర్న్ మిషన్ చంద్రయాన్-4 2028లో ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇక భారత్-అమెరికా సంయుక్తంగా చేపట్ట దలచిన నిసార్ మిషన్‌పై కూడా సోమనాథ్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. వచ్చే ఏడాది అంటే 2025లోనే ప్రారంభించే అవకాశం ఉందని తెలిపారు. జపాన్ అంతరిక్ష పరిశోధన సంస్థ జగ్జాతో చంద్రయాన్-5 మిషన్ ప్రయోగం చేపట్టనున్నామని, ఇది మూన్-ల్యాండింగ్ మిషన్ అని వివరించారు. ఈ మిషన్ అసలు పేరు లుపెక్స్ లేదా 'లునార్ పోలార్ ఎక్స్‌ప్లోరేషన్' అని చెప్పారు. అయితే ఈ ప్రయోగాన్ని ఎప్పుడు చేపడతారన్న సమయాన్ని ఆయన వెల్లడించలేదు. అయితే ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం 2025లో ఈ ప్రయోగం చేపట్టాల్సి ఉంటుంది. కానీ ఇప్పుడు ఆ ప్రాజెక్టుని చంద్రయాన్-5గా సోమనాథ్ పేర్కొన్నారు కాబట్టి చంద్రయాన్-4 పూర్తయిన తర్వాత 2028లో చేపట్టే సూచనలు కనిపిస్తున్నాయి.

## రాష్ట్ర రెవెన్యూ శాఖలో ప్రక్షాళన

(మొదటి పేజీ తరువాయి)




ఒకే సారి ఇంత పెద్ద సంఖ్యలో బదిలీ చేయడం చర్చనీయాంశంగా మారింది. పలువురు అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, భూ సేకరణ అధికారులు, సివిల్ సప్లయిస్ వంటి శాఖల్లో పని చేస్తున్న వారిని బదిలీ చేశారు. ఎవరూ ఊహించని రీతిలో వేర్వేరు స్థానాలకు ట్రాన్స్?వర్లు జరిగాయి. ఈ మేరకు సోమవారం రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. హైడ్రా విస్తరణ, కొత్త ఆర్వోఆర్ చట్టం, ధరణి స్థానంలో భూమాత, పెండింగ్ భూ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ స్థలాల రక్షణ వంటి అనేకాంశాల నేపథ్యంలో ఈ బదిలీలు జరిగినట్లు తెలిస్తోంది.

## నూతన బైక్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ ప్రతినిధి: అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని శ్రీ గిరి మోటార్స్ నూతన బైక్ షోరూంను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. ఎక్కువ మంది ప్రజలు 'ఇ' బైక్‌ల పట్ల ఆకర్షితులవుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఇంధనం, నిర్వహణ ఖర్చులను తగ్గించి పర్యావరణానికి ఇది ఎంతో దోహదపడుతుందని అన్నారు. 'ఇ' వాహనాలను ప్రోత్సహించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో చొరవ చూపి, ప్రోత్సహిస్తుందని వెల్లడించారు. అనంతరం షోరూం నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య





**హనుమకొండ ప్రతినిధి: అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో డిఆర్డిఎ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య సోమవారం పరిశీలించారు. సన్న, దొడ్డు రకం ధాన్యాలు కొనుగోలుకు ఏర్పాటుచేసిన రెండు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడుతూ రైతులకు సరిపోను బస్తాలు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు దొడ్డు,సన్న రకాల ధాన్యం వస్తుందని, తేమశాతాన్ని పరిశీలిస్తున్నారా అని, ప్యాడీ క్లీనర్ అందుబాటులో ఉందా, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేశారా, ధాన్యాన్ని సరిగ్గా క్లీనింగ్ చేస్తున్నారా అని అధికారులను, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిబంధనల ప్రకారం అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, టెంటు, తదితర ఏర్పాట్లు ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం ఆరబోసిన రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల కు వచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. డిఆర్డిఓ నాగ పద్మజ, తహసిల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, వ్యవసాయ అధికారులతో పాటు రైతులు పాల్గొన్నారు.

## మా పరిధి వరకు మేము భిక్షాటన చేస్తాము

**• వేరే వర్గం వారు మా పరిధిలోకి రాకుండా చూడాలని సీపీ ఆఫీస్ , రూరల్ పోలీస్ స్టేషన్లో వినతి పత్రాలు. అందజేసిన హిజ్రాలు**



**ఖమ్మం, అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** హిజ్రాలు అయినా మేమందరం కలిసి గత కొన్ని నెలల క్రితం కొన్ని నియమా నిబంధనలు పెట్టుకున్నాం . ఖమ్మం సిటీలో కొంతమంది మరి కొంతమంది పల్లెటూరులో తిరగాలని . ఆ రూల్స్ ను ఖమ్మం సిటీలో తిరిగేవారు అతిక్రమించారు . మేము బిక్షాటన చేయడానికి పల్లెటూరు వెళ్లిన అనగా ముదిగొండ , నేలకొండపల్లి . ఆ ఊరు కూడా మావేనని మాపై ఇంకొక వర్గం దౌర్జన్యం చేస్తున్నారని మాపై బెదిరింపులకు పాల్పడుతూ మనిషికి 10,000 చొప్పున డిమాండ్ చేస్తున్నారని వారిపై తగు చర్యలు తీసుకోవాలని రూరల్ పోలీస్ స్టేషన్ మరియు సిపి ఆఫీసులో వినతి పత్రాన్ని ఇచ్చారు . మా పరిధి వరకు మేము భిక్షాటన చేస్తాము . వేరే వర్గం వారు మా పరిధిలోకి రాకుండా చూడాలని ఖమ్మం సిటీ లో తిరిగే హిజ్రాల వల్లన మాకు ప్రాణహాని ఉందని కావున వారి నుండి రక్షణ కల్పించాలని ఒక వర్గం కోరారు . ఈ కార్యక్రమంలో కే.తనుశ్రీ , జి.శ్రీవల్లి , బి.తులసి పి.సిరి , డి.దుర్గ , వి.సాయి పల్లవి , వై.ప్రసన్న , ఎం.మీనా , ఎస్.కె నికిత , డి.సౌమ్య , బి.వినీత , వి.యశ్వంతి చారి , బి.నిత్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాలు జాతీయ నాణ్యత ప్రమాణాలకనుగుణంగా సేవలందించాలి: కలెక్టర్ ప్రావీణ్య



**హనుమకొండ ప్రతినిధి: అక్టోబర్ 28 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఆరోగ్య కేంద్రాలలో కనీస ప్రమాణాలను పాటించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జాతీయ నాణ్యత ప్రమాణాల కల్పన పై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు, బస్తీ దవాఖానా మెడికల్ ఆఫీసర్లు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మెడికల్ ఆఫీసర్లతో కలెక్టర్ సమీక్షా మరియు శిక్షణ సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పటికే జిల్లాలో రెండు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఐదు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు జాతీయ నాణ్యత ప్రమాణాలు గుర్తింపు లభించాయి. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. ఆరోగ్య కేంద్రాలలో ఇలాంటి ఇబ్బందులు లేకుండా వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో తాగునీటి సౌకర్యంతో పాటు విద్యుత్, భవనాల మరమ్మతు పనులు, టాయిలెట్స్, తదితర వసతుల కల్పనకు ఈ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని 2 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 2 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 3 బస్తీ దవాఖానాలలో, 10 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లు, సిహెచ్ సి కమలాపూర్ లను ఈ సర్టిఫికేషన్ కోసం అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. లలితాదేవి, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ విజయ్ కుమార్, టీఎస్ఎంఐడీసి అధికారులు రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీట్ సాధించిన బానోత్ రీతిక్‌నీ అభినందించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ ప్రతినిధి: అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే నివాసం నందు పర్వతగిరి మండల పరిధిలోని అన్నారం (దూపతండ) కి చెందిన బానోత్ రీతిక్ ఎంబిబిఎస్ సీట్ సాధించిన సందర్భంగా సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బానోత్ రితిక్ కి వైద్య విద్య పరికరాలను అందించి శాలువాతో సత్కరించి అభినందించటం జరిగింది. అనంతరం విద్యార్థుల తల్లితండ్రులను అభినందించి ఎంబిబిఎస్ విద్య పూర్తి అయ్యే వరకు మీకు ఏ అవసరం ఉన్న నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చి అలాగే ఉన్నత స్థాయికి ఎదుగాలి ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల అధ్యక్షుడు జటోత్ శ్రీనివాస్ నాయక్, దూపతండ బూత్ కన్వీనర్ మోహన్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు దరంసోతు తిరుపతి నాయక్, కాంగ్రెస్ నాయకులు పుల్ సింగ్ తో అతని తల్లి క్రాంత తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ ప్రతినిధి: అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్ లోని వారి నివాసంలో మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమానికి శ్రమిస్తున్న మీరు ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు ప్రజలకు సేవలందించాలని మనస్ఫూర్తిగా భగవంతుడిని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే కడియంశ్రీహరి అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**హనుమకొండ ప్రతినిధి: అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో, వెంకటాద్రి పేట గ్రామములో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే రైతులకు న్యాయం జరుగుతోందని అన్నారు.. రైతులకు 2 లక్షలు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతోందన్నారు. రానున్న రోజుల్లో వారికి అనేక సంక్షేమ ఫలాలు అందనున్నాయని తెలిపారు. పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. ధాన్యం ఏ గ్రేడ్ 2,320, బీ గ్రేడ్ 2,300, సన్నరకానికి అదనంగా 500 బోనస్ చెల్లిస్తామన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. . గత ప్రభుత్వాలు ప్రభుత్వపరంగా రావాల్సిన సబ్సిడీలను అందించలేదని విమర్శించారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని అన్నారు. నాణ్యమైన ధాన్యం తీసుకువస్తే ఏ విధమైన అదనపు తూకం వేయడం, కోతలు విధించడం ఉండదని, గత ప్రభుత్వంలో కొనుగోలు కేంద్రాలలో రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారని ప్రజాపాలనలో రైతుల సంక్షేమం పూర్తి స్థాయిలో ఉంటుందని హామీ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్లు అప్పు చేసి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాలా తీయించిందన్నారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరంలోపే 23 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. డిసెంబర్ 9 సోనియాగాంధీ పుట్టిన రోజు వరకు 31 వేల కోట్ల పంట రుణాలు మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారన్నారు. రైతులు కూడా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోవాలని కోరారు. రూ. 2 లక్షల పైన పంట రుణాలు తీసుకున్న వారికి, రెండు లక్షల వరకు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దానికి కావలసిన మార్గదర్శకాలు కూడా ప్రభుత్వం తయారు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తూ రైతులకు అండగా నిలుస్తుంటే.. బీఆర్ఎస్, బిజెపి పార్టీలు పనిగట్టుకుని కాంగ్రెస్ పార్టీ పై దాడులు చేస్తున్నాయని విమర్శించారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ పదేళ్లలో తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదన్నారు. విభజన హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్, బిజెపి నాయకులు కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే డివిజన్ కోసం ఏనాడూ కృషి చేయకుండా ఇప్పుడు ఏం ముఖం పెట్టుకొని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంపై ప్రజలపై బిజెపి నాయకులకు ఏమాత్రం ప్రేమ ఉన్న రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుండి 50 వేల కోట్లు తీసుకొచ్చి అప్పుడు మాట్లాడండి అంటూ డిమాండ్ చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్దే నా లక్ష్యమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావణ్య శిరీష్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పిఎసిఎస్ డైరెక్టర్లు ఇతర అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజల అభిమానాన్ని చూరగొంటున్న ఎర్రబెల్లి పున్నం చందర్ రావు

**- స్వంత ఖర్చులతో తుమ్మచెట్ల తొలగింపు**



**మొగుళ్ళపల్లి, అక్టోబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు నిత్యం ప్రజాసేవలో నిమగ్నమగుతూ..ప్రజల అభిమానాన్ని చూరగొంటున్నాడు. మొగుళ్ళపల్లి నవాబుపేట గ్రామాల మధ్యన బీటీ రోడ్డుకు ఇరువైపులా తుమ్మ చెట్లు భారీగా పెరిగి వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో గ్రామస్తుల కోరిక మేరకు ఆయన సోమవారం జెసిబి సహాయంతో అట్టి తుమ్మ చెట్లను తొలగించారు. నిన్న పెద్దమ్మ చెరువు కట్టకు భారీగా పెరిగిన తుమ్మ చెట్లను తొలగించి..ఈరోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కరీంనగర్ జిల్లాకు అనుసంధానంగా ఉండే బీటీ రోడ్డుకు ఇరువైపులా కలిగిన భారీ తుమ్మ చెట్లను తొలగించి ప్రజల మన్ననలను పొందుతున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, నియోజకవర్గ ప్రజలు ఆయనను అభినందిస్తున్నారు.

## విధి వ్యాపారుల పట్ల నిర్లక్ష్యం చూపుతున్న బల్దియా అధికారులు







**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని విధి వ్యాపారుల పట్ల బల్దియా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు, విధి వ్యాపారుల కోసం నిర్మించిన షటర్ల కోసం ఒక వెయ్యి రూపాయల చొప్పున బ్యాంకులో డిమండ్ డ్రాఫ్ట్ ద్వారా వసూలు చేశారు, కానీ ఒక వెయ్యి రూపాయల విషయంలో గానీ, షటర్ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు, కార్యాలయంలో సంప్రదిస్తే పొంతన లేని సమాధానాలను అధికారులు చెబుతున్నారు అని విధి వ్యాపారులు చెబుతున్నారు, ఇప్పటికైనా మేల్కొని విధి వ్యాపారుల కోసం నిర్మించిన షటర్లను విధి వ్యాపారులకు ఇవ్వాలని కోరుతున్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్‌పై కలెక్టర్‌కు పిర్యాదు

**హసన్‌పర్తి, అక్టోబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం అనంతసాగర్ గ్రామ జాతీయ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ పై సోమవారం గ్రీవెన్స్ సెల్ లో జిల్లా కలెక్టర్ కు గ్రామస్తులు పిర్యాదు చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ తన సొంత ఇంటి నిర్మాణ పనులకు ఉపాధి కూలీలను ఉపయోగించుకున్నారని, కూలీలు జాబ్ కార్డులు అడిగితే వారిని అసభ్యంగా దుర్భాషలాడుతున్నారని పిర్యాదు లో పేర్కొన్నారు. హరితహారం మొక్కలను కాపాడడంలో ఫీల్డ్ అసిస్టెంట్ నిర్లక్ష్యం వహించారని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ చేసిన తప్పులను గత నెలలో జరిగిన సామాజిక తనిఖీలో గుర్తించినా అతనిపై సంబందిత మండల అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. గత నెలలో జరిగిన గ్రామసభ ఎలాంటి చాటింపు లేకుండా గ్రామస్తులు లేకుండానే, గుట్టు చప్పుడు కాకుండా కేవలం అధికారులు మాత్రమే గ్రామసభ నిర్వహించారని పేర్కొన్నారు. అవినీతి చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ ను సంబందిత మండల అధికారులు కాపాడే ప్రయత్నం చేస్తున్నారని, ఫీల్డ్ అసిస్టెంట్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పిర్యాదు చేశారు.



## అర్కండ్ల వాగుపై బ్రిడ్జి కట్టండి పట్టించుకోని ప్రభుత్వ అధికారులు



**వీణవంక, అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** అర్కండ్ల వాగులో తప్పిన ప్రమాదం, ఎలభాక గ్రామానికి చెందిన ఊట్ల స్వామిదాసు కు చెందిన ట్రాక్టర్లో వడ్ల లోడు బస్తాలు కొత్తగాట్టు గ్రామానికి మిల్లుకు తరలిస్తూండగా అర్కండ్ల వాగులో ప్రమాదశత్తు లోడు కూలడం జరిగింది, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వాగుపై బ్రిడ్జి మంజూరు చేయాలనీ వీణవంక మరియు శంకరపట్నం మండలాల ప్రజలు కోరుతున్నారు

## కలెక్టర్‌తో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి స్థల పరిశీలన...



**గన్నేరువరం, అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజల నుంచి వచ్చిన వినతుల మేరకు గన్నేరువరంమండలం చొక్కారావుపల్లి నుంచి ఖాజీపూర్ వరకు వంతెన నిర్మాణం చేపట్టే విషయంలో మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ చొక్కారావుపల్లి నుంచి ఖాజీపూర్ వరకు వంతెన నిర్మాణానికి సంబంధించి అంచనాలు తయారు చేయించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి ప్రతిపాదనలు అందజేస్తామని, ప్రభుత్వపరంగా అనుమతులతోపాటు నిధులు మంజూరు కోసం ప్రయత్నిస్తామన్నారు. అనుమతులు లభించి నిధులు మంజూరు కాగానే వెంటనే పనులు చేపడతామన్నారు. వంతెన నిర్మిస్తే ఈ మార్గంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని, కరీంనగర్ వెళ్లేందుకు (12) కిలోమీటర్ల దూరం తగ్గుతుందన్నారు.

## ప్రజా నాయకుడు పొంగులేటి శ్రీనన్న పుట్టినరోజు వేడుకలు

### - పుట్టినరోజు వేడుకలలో అశ్వారావుపేట మండల కాంగ్రెస్ నాయకులు



**అశ్వరావుపేట, అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేటలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణం సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది ఆ వేడుకలలో పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అశ్వారావుపేట మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ తుమ్మ రాంబాబు , చిన్నంశెట్టి సత్యనారాయణ ,సుంకవల్లి వీరభద్రరావు, జూపల్లి ప్రమోద్ , నంద్రు రమేష్ , కానూరి మోహనరావు , వేముల ప్రతాప్ , కోలా లక్ష్మినారాయణ, కొర్రి వెంకటేశ్వరావు, ఆళ్ల సత్యనారాయణ , మిండ హరిబాబు, తగరం ముత్తయ్య , శంకర్ , శేఖర్ , రామస్వామి , ఆళ్ల నాగేశ్వరరావు ,కాంగ్రెస్ నాయకులూ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పాలనలో పంచాయతీలు నిర్వీర్యం: ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి..





**మానకొండూరు, అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ పాలనలో పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యమైపోయిందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మార్నింగ్ వాక్ లో భాగంగా సోమవారం మానకొండూర్ మండలం లోని ఊటూరు గ్రామ సందర్శనకు విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ వార్డులు, కాలనీల్లో పర్యటిస్తూ గ్రామస్తులతో ముచ్చటించారు.రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పంచాయతీలను బలోపేతానికి పాటుపడక పోవడం వల్ల పంచాయతీల ప్రగతి కుంటుపడిందన్నారు. పదేళ్లు గ్రామాల అభివృద్ధి, ప్రజల సమస్యలను ఏ మాత్రం పట్టించుకోకుండా నిద్రపోయిన గులాబీ నేతలు ఇప్పుడు సమస్యల గురించి వల్లవేయడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఊటూర్ స్కూల్ లో అనేక సమస్యలు నెలకొని ఉన్నప్పటికీ తన దృష్టికి ఎందుకు తీసుకు రాలేదని ఆ గ్రామ పెద్దలను ప్రశ్నించారు.సమస్యలను ప్రత్యక్షంగా చూసేందుకు ఒక్కసారైనా స్కూల్ రమ్మని పిలవలేదన్నారు.పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను సమకూర్చడం, భవిష్యత్ తరాల కోసం పాఠశాలలను అభివృద్ధి పర్చడమే కాకుండా వాటిని అద్భుతంగా తీర్చిదిద్దుకోవాల్సన అవసరం ఉందన్నారు. గ్రామంలో ఇళ్లు లేని నిరుపేదలకు గృహాలు మంజూరు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్. వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బొంగోని సునీల్, పార్టీ నాయకులు గోపు శ్రీనివాస్ రెడ్డి, ఆర్.శ్రీనివాస్ రెడ్డి, పల్లె సత్యనారాయణ రెడ్డి, కనుకం సంపత్, దొమ్మాటి మల్లేష్, రామగిరి మల్లేష్, శివారెడ్డి, వి.శంకర్, కనుకుంట్ల నర్సయ్య, జంగ శ్రీధర్, కె.భూంరెడ్డి, ఎం.శంకర్, ఎం.శ్రీనివాస్, డి.రాజేశం, ఎం సదయ్య,కె.గణపతి, పి.మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## టెండర్లు పిలిచి పనులు చేపట్టండి పంచాయతీరాజ్ అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆదేశం



**మానకొండూర్, అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గానికి మంజూరైన 4.90 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచి సత్వరమే పనులు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఎల్.ఎం.డీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ అధికారులతో ఆశాఖకు సంబంధించిన పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మానకొండూర్, శంకరపట్నం, తిమ్మాపూర్, గన్నేరువరం మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రహారీ గోడలు,టాయిలెట్లు, వంటగదుల నిర్మాణ పనులకు 4.90కోట్ల రూపాయలు మంజూరైనట్లు చెప్పారు. ఆయా పనులు చేపట్టేందుకు వీలుగా వెంటనే టెండర్లు ఆహ్వానించాలన్నారు. అర్హులైన టెండరుదారులకు పనుల కాంట్రాక్ట్ అప్పగిస్తూ వెంటనే పనులు ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.పనుల్లో నాణ్యత లోపించకుండా ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని సూచించారు. అలాగే నియోజకవర్గంలో చేపట్టిన పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను కూడా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయించాలన్నారు.ఈ సమావేశంలో పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజినీర్లు చంద్రశేఖర్ (కరీంనగర్ ), భూమేశ్వర్ (సిరిసిల్ల) డీఈలు మంజుభార్గవి, రవి ప్రసాద్ తోపాటు ఏఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎంఐఎం పట్టణ కమిటీ అధ్యక్షుడిగా ఇమ్రాన్ అలీ ఎన్నిక...

- ఎన్నికల పరిశీలకులుగా హాజరైన సమద్ బిన్ అబ్దాత్..గులాం అహ్మద్ హుస్సేన్
- ప్రజాసేవ చేసేవారికి ఎంఐఎంలో తగిన గుర్తింపు ఉంటుంది
- ఎంఐఎం రాష్ట్ర సభ్యత్వ నమోదు ఇంచార్జ్ సమద్ బిన్ అబ్దాత్



**పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎంఐఎం పార్టీ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడిగా ఇమ్రాన్ అలీ, ప్రధాన కార్యదర్శిగా అడ్వకేట్ ఇమ్రాన్ ఎన్నికయ్యారు. పట్టణ కమిటీ ఎన్నిక కార్యక్రమంలో మొదటగా పెద్దపల్లి పట్టణానికి సంబంధించి (4)వార్డుల్లో, వార్డు కమిటీ అధ్యక్షులను, కమిటీ సభ్యులను ఎన్నికల జరిగింది. అనంతరం వార్డు అధ్యక్షుల ఏకాభిప్రాయంతో పట్టణ అధ్యక్షుడిగా మహమ్మద్ ఇమ్రాన్ అలీ, ప్రధాన కార్యదర్శిగా అడ్వకేట్ ఇమ్రాన్ లు ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు ఎంఐఎం పార్టీ రాష్ట్ర సభ్యత నమోదు ఇంచార్జ్ సమద్ బిన్ అబ్దాత్, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు, ఉమ్మడి జిల్లా ఎంఐఎం ఇన్చార్జ్ సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ లు ప్రకటించారు. ఈసందర్భంగా ఎన్నికల పరిశీలకులు సమద్ బిన్ అబ్దాత్ మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం పెద్దపల్లి ఎంఐఎం పట్టణ కమిటీ ని రద్దు చేయడం జరిగిందని రద్దు చేశాక, ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం తో పాటు, పట్టణానికి సంబంధించి నాలుగు(4) వార్డుల్లో సభ్యత్వ నమోదు పూర్తి చేసి అట్టి సభ్యత నమోదుకు సంబంధించిన ప్రతి అంశాన్ని తమ అధినేత అసదుద్దీన్ ఓవైసీ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అన్నారు. అనంతరం తమ అధినేత ఆదేశాల మేరకు సోమవారం వార్డు కమిటీ అధ్యక్షులు ఎన్నికతో పాటు పట్టణ కమిటీనీ ఎన్నికను యావత్తు కార్యకర్తల సమక్షంలో ఎన్నుకోవడం జరిగిందని వెల్లడించారు. ఎన్నికైనటువంటి నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కోరుట్ల మున్సిపల్ కౌన్సిల్లో అత్యధికంగా కౌన్సిలర్ సీట్లు గెలవాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతం కోసం నూతన కమిటీ అందర్నీ కలుపుకొని పనిచేయాలని, పార్టీని సంస్థగతంగా ప్రజల్లో నిర్మాణం చేయాలని నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అలుపెరుగకుండా కృషి చేయాలని సూచించారు. ఎంఐఎం పార్టీ యొక్క గుర్తింపు ప్రజాసేవతోనే వస్తుందన్నారు. ప్రజా సేవ కోసం పరితపించే నాయకులకు ఎంఐఎం పార్టీ తప్పకుండా తగిన గుర్తింపు ఇస్తుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో...ఎంఐఎం నూతన కమిటీ సభ్యులు ఉమేర్ శోభి బేగ్, ఫుర్ ఖాన్, కలీమ్, మొయిజ్ తీపి పాటు నాయకులు సోహైల్, సమీర్, ఆమెర్, అసిఫ్, అదిల్ తదితరులు పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురైన కేజీబీవి విద్యార్థులను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

- బాలికలకు మెరుగైన వైద్యం అందిస్తాం:మంత్రి శ్రీధర్ బాబు





**పెద్దపల్లి, అక్టోబర్ -28 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేజీబీవీలో అస్వస్థతకు గురైన బాలికలు పూర్తిస్థాయిలో కోలుకునే వరకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న ముత్తారం మండల కేంద్రములోని కే.జి.బి.వి విద్యార్థినులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పరామర్శించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ముత్తారం మండలంలోని కే.జి.బీ.విలో బాలికలు అస్వస్థతకు గురైతే హాస్టల్ వార్డెన్ సమాచారం అందించడంతో వెంటనే జిల్లా ఆసుపత్రికి 53 మంది చిన్నారి బాలికలను తరలించి 10 మంది వైద్యులు, 20 మంది స్టాఫ్ నర్సులు ఆధ్వర్యంలో అత్యుత్తమ చికిత్స అందించామని అన్నారు. బాలికలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి ఐవి ఫ్లూయిడ్స్, స్టెరాయిడైస్ మొదలగు చికిత్సను అందించామని అన్నారు. కొంత మంది బాలికలకు చలికాలంలో శ్వాస సంబంధిత ఇబ్బందులు ఎదుర్కునే మెడికల్ హిస్టరీ ఉందని, వారికి ఆసుపత్రిలో ఆక్సిజన్ సౌకర్యం చికిత్స అందుబాటులో పెట్టామని అన్నారు.ఆసుపత్రిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన అధికారిని ఇంచార్జి పెట్టి బాలికలకు అందిస్తున్న చికిత్సను పర్యవేక్షిస్తున్నామని, బాలికల తల్లి దండ్రులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పడం జరిగిందని అన్నారు. బాలికలు ఒకే సారి అస్వస్థతకు గురి కావడానికి గల కారణాలను విచారిస్తున్నామని, అక్కడ సమీపంలో గల డంప్ యార్డ్ ను తరలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని మంత్రి తెలిపారు.53 మంది బాలికలు క్షేమంగా ఉన్నారని ఎవరు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విద్యార్థులు పూర్తిస్థాయిలో కోలుకునే వరకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది వైద్యులు, కలెక్టర్ నిరంతరం పర్యవేక్షిస్తారని అన్నారు. కేజీబీవీ పాఠశాలలో కూడా పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత పై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తారని, భవిష్యత్తులో బాలికలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్‌కుమార్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్‌ల ద్వారా పేదలకు చేయూత...



**మానకొండూరు, అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా పేదలకు ఆర్థికంగా చేయూతనందిస్తోందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం ఆయన గన్నేరువరం మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ వరం లాంటిదని, దీన్ని ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలోని 17 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 4.51 కోట్ల రూపాయలు మంజూరైనట్లు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో గన్నేరువరం తహశీల్దార్ నరేందర్, వ్యవసాయ అధికారి కిర్మణయి, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, బెజ్జంకి మండల పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అంతగిరి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 05న గుగులోత్ ధర్మ ప్రథమ వర్ధంతి... ఖమ్మంలో రాష్ట్రస్థాయి గిరిజన సమ్మేళనం...

- తెలంగాణ గిరిజన సంఘం మహబూబాద్ జిల్లా కార్యదర్శి భూక్యా హరి నాయక్




**గార్ల, అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజా ఉద్యమాల సారథి, గిరిజన సంఘం వ్యవస్థాపక నాయకులు అమరజీవి గుగులోతు ధర్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా నవంబర్ 5,6 తేదీలలో ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగే రాష్ట్రస్థాయి గిరిజన సమ్మేళనమును గిరిజన ప్రజలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆ ప్రజా సంగం జిల్లా కార్యదర్శి హరి నాయక్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆ సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గూగులోతు ధర్మ ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు కలిగిన ప్రజానాయకుడు విద్యార్థి దశలోనే వామపక్ష భావాలవైపు ఆకర్షితుడై మార్క్సిస్టు పార్టీలో అంచలంచెలుగా ఎదుగుతూ 1973 నుండి విద్యార్థి యువజన సంఘాల్లో చేరి విద్యార్థి, యువకుల సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించారని, కార్మికులు, రైతులు ,వ్యవసాయ కార్మికులు, గిరిజనులు, పేదల సమస్యల పై క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ నిరంతరం ఉద్యమిస్తూ అనేక విజయాలను సాధించిన ప్రజానాయకుడిగా అందరివాడిగా గుర్తింపు పొందారని అన్నారు. మైదాన ప్రాంత గిరిజనుల సమస్యల కోసం పని చేయాలని 1994లో మైదాన ప్రాంత గిరిజన సంఘం ఏర్పాటు చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తండాలలో పర్యటిస్తూ వారి సమస్యల్లో మమేకమవుతూ అధికారులు, రాజకీయ నాయకుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించి అనతి కాలంలోనే పేదలు, గిరిజనుల అభిమానాన్ని చురగొన్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల నాయకులు భూక్య పుల్ సింగ్, రున్వాల్ రాజేష్, లకావత్ శ్రీను నాయక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట నిరుపేదలకు ఇచ్చిన నివేశన స్థలాన్ని కబ్జా చేసిన పోలీస్ ఉద్యోగి....

**● డబ్బు,రాజకీయ అధికార అండదండలతో నిరుపేద భూములపై కన్ను**

**జమ్మికుంట, అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** జమ్మికుంట మండలం ధర్మారం శివారులోని కోరపల్లి రోడ్ జమ్మికుంట పోలీస్ క్వార్టర్స్ ముందున్న సర్వేనెంబర్ (467/14) లో 1989లో నాటి ప్రభుత్వం నిరుపేదల కింద సుమారు 15 మంది లబ్ధిదారులకు కేటాయించడం జరిగిందన్నారు.కాగా నిరుపేద కుటుంబానికి చెందిన కీ.శే. రావుల సుశీల లకు ఫ్లాట్ నెంబర్ (15) లో (33 ఐ 40) గల స్థలాన్ని కెటాయించడం జరిగిందన్నారు ప్రభుత్వం జారీ చేసిన నివేశన స్థల పట్టా ఆధారంగా 1990 లో నాటి కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారికంగా అనుమతి తీసుకొని 60 రూపాయల చలానా కూడా తీసుకొని తాత్కాలిక ఇంటిని నిర్మించుకొని నివాసం ఉంటున్న తరుణంలో రావుల సుశీల అనారోగ్యానికి తీవ్ర గురికాగ తమ ఏకైక కుమారుడు రావుల ఠాకూర్ శ్రీధర్ సింగ్ తన తల్లిని బ్రతికించడం కోసం వెంటనే హనుమకొండ లోని ప్రైవేట్ హాస్పిటల్ తీసుకువెళ్లి ప్రాణాపాయ స్థితిలో ఉన్న తమ తల్లిని లక్షల రూపాయలు అప్పు చేసి బ్రతికించుకొని తమ వద్దనే ఉంచుకొని జీవినం తరుణంలో తాత్కాలికంగా వేసుకున్న గుడిసె శిథిలావస్థకు చేరుకొని కూలిపోగా తమ కేటాయించిన స్థలం పై సమీపంలో ఉంటున్నటువంటి ఎస్సీ కులానికి చెందిన గొట్టే హర్షవర్ధన్ తండ్రి గోవర్ధన్ కన్నేసి అక్రమంగా రేకుల షెడ్డు ను నిర్మించుకున్నాడని అట్టి విషయం తెలుసుకున్న కీర్తి శేషులు రావుల సుశీల కుమారుడు యగు రావుల ఠాకూర్ శ్రీధర్ సింగ్ తన కుమారుడు భార్య వెళ్లి అడ్డుకొనగా ఎస్సీ కులానికి చెందిన గొట్టే హర్షవర్ధన్ లికులం పేరుతో దూషించారని తన అక్రమంగా నిర్మించిన షెడ్డును కూల్చారనిపట్టాదారు రావుల సుశీల, తమ





కుమారుడు రావుల ఠాకూర్ శ్రీధర్ సింగ్, కోడలు కవిత, మనుమడు శివ పేర్లపై జమ్మికుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా,నాటి పోలీస్ అధికారులు విచారణ జరిపి తప్పుడు కేసు కింద అట్టి కేసును కొట్టి వేయడం జరిగిందని తెలిపారునాటి నుండి తమ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకున్న గొట్టే హర్షవర్ధన్ జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో ఎలాంటి పత్రాలు సమర్పించకుండా సర్వే నెంబర్ వేయకుండా ఇంటి నెంబర్ తీసుకొని దొంగ పత్రాల ఆధారంగా బిజిగిరి గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ సర్దన రవీందర్ తల్లి యగు సర్ధన ఎల్లమ్మ పేరిట హుజరాబాద్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని బాధితులు ఆరోపించారుఅనంతరం సర్దన ఎల్లమ్మ పేరు నుండి తమ కుమార్ యగు ప్రభుత్వ ఉద్యోగి (కానిస్టేబుల్) సర్దన రవీందర్ పేరుతో 2020 లో సబ్ రిజిస్టర్ హుజురాబాద్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని నాటి నుండి నేటి వరకు జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం జమ్మికుంట పోలీస్ స్టేషన్, చుట్టూ తిరుగుతున్నప్పటికీ బాధితుల కు ఎలాంటి న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారుసర్దన రవీందర్ పేరున రిజిస్ట్రేషన్ కావడంతో 2024 మార్చి నెలలో పక్కా భవనాన్ని



నిర్మించుకోవాలని ముగ్గు పోసి పిల్లర్ గుంతలు తీస్తున్నారని తెలుసుకున్న బాధితులు అక్కడికి చేరుకోగా, తమ నివేశన స్థలం లో ఎందుకు ఇంటిని నిర్మిస్తున్నావు అని ప్రశ్నించగా ఇది నాదే ఎందుకే పక్కా ఇళ్లు కడుతున్నానని దౌర్జనం, బెదిరించడంతో ఏమి చేయలేక బాధితులు (100) నెంబర్ కు డయల్ చేసి ఫిర్యాదు చేయగా జమ్మికుంట పోలీస్ స్టేషన్ నుండి పోలీస్ లు వచ్చి సమస్య పరిష్కారం అయ్యే వరకు ఆ పనిని ఆపాలని సూచించంగా తాత్కాలికంగా నిలిపి వేయడం జరిగిందని బాధితులు తెలిపారు ప్రభుత్వం సుమారు (15) మంది నిరుపేదలకు 1989 సం.లో నివేశన స్థలాలు జారీ చేయగా అట్టి భూమిని అక్రమార్కులు అధికారుల రాజకీయ అండ దండలతో కబ్జాలు చేస్తూ దౌర్జన్యాలకు పాల్పడడం దుర్మార్గమైన చర్య అని అన్నారుతమ నివేశి స్థలాన్ని కాపాడుకోవడం కోసం రాజకీయ నాయకులు ప్రభుత్వ ఉద్యోగుల వద్దకు వెళ్లిన అక్రమార్కులకు భయపడి అధికారులు కూడా నిమ్మకు నిరుత్తనట్లు వ్యవహరించడం బాధాకరమని అన్నారు.ప్రభుత్వం కేటాయించిన భూమిని దక్కించుకోవడం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమేనని బాధితులు తెలిపారుదీనిపై ఉన్నత అధికారులు దృష్టి సాదించి ఆక్రమణకు గురి అయిన తమ నివేశస్థలాన్ని తమకు ఇప్పించి, అక్రమంగా తమ నివేదన స్థలాన్ని అక్రమించుని మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేసిన వారిని చట్ట ప్రకారం శిక్షించాలని కోరారుబాధితుడు రావుల ఠాగూర్ శ్రీధర్ – కవితజమ్మికుంట – 9989469216

# అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న గోపులాపూర్ వైన్స్‌ను సీజ్ చేయండి...

**● లైసెన్స్ రద్దు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**● జిల్లా కలెక్టర్ కు, జిల్లా ఎస్పీ కి, జిల్లా ఎక్సైజ్ అధికారులకు పిర్యాదు ● రోజుకు వేలల్లో - నెలకు లక్షల్లో - ఏడాదికి కోట్లల్లో దోపిడీ ● స్టిక్కర్ పేరుతో విచ్చల విడిగా దోచుకుంటున్నారని ఆరోపణ ● క్వార్టర్‌కు రూ.20, బీరుకు రూ.20, హాఫ్ కు రూ.40, ఫుల్లు కు రూ.80 చొప్పున దోపిడీ ● మామూళ్ల మత్తులో పట్టించుకోని అధికారులు**

**● బుగ్గారం విడిసి, యండిసిల న్యాయ పోరాటం..**




**జగిత్యాల జిల్లా, అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** యం.ఆర్.పి. కంటే ఎక్కువ ధరలకు మద్యం విక్రయిస్తూ పేద ప్రజలను దోచుకుంటున్న గోపులాపూర్ లోని "శ్రీ లక్ష్మీ నరసింహ వైన్స్ ( జె.టి.ఎల్. 042 )" ను సీజ్ చేయాలని సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ కు, జిల్లా ఎస్పీ కి, జిల్లా ఎక్సైజ్ అధికారులకు బుగ్గారం విడిసి, ఎండిసి ల ఆధ్వర్యంలో పిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బుగ్గారం మండల అభివృద్ధి కమిటీ కన్వీనర్ చుక్క గంగారెడ్డి విలేఖరులతో మాట్లాడారు.ఈ వైన్స్ ద్వారా మండలంలోని (11) గ్రామాలలో గల బెల్ట్ షాప్ లకు అక్రమంగా, నాణ్యత లేని నాసిరకం – కల్తీ మధ్యంను, ఎంఆర్ పి కంటే అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. వెంటనే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఇట్టి దుకాణం యొక్కమద్యం లైసెన్స్ రద్దు చేయాలని, లైసెన్స్ దారునిపై, లీజ్ కు తీసుకున్న మద్యం దలారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.స్టిక్కర్ పేరుతో విచ్చల విడిగా దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. వైన్స్ యజమానులు బెల్ట్ షాపులకు హెూల్ సేల్ ధరలకు మద్యం ఇవ్వాల్సింది పోయి వారికి ఎం.ఆర్.పి. కంటే అధిక ధరలకు అనగా క్వార్టర్ సీసాకు రూ.10, బీరు కు రూ.10, హాఫ్ సీసా కు రూ.20, ఫుల్లు సీసా మద్యం కు రూ.40 చొప్పున అధిక ధరలకు మద్యం ను – స్టిక్కర్ వేసి విక్రయిస్తున్నారని తెలిపారు.బెల్ట్ షాప్ ల వారు వారి లాభం కోసం క్వార్టర్ సీసాకు రూ.20, బీరు కు రూ.20, హాఫ్ కు రూ.40, ఫుల్లు కు రూ.80 చొప్పున అధిక ధరలతో మండల వ్యాప్తంగా మద్యం ప్రియులను దోచుకోవడం జరుగుతోందన్నారు.మండల వ్యాప్తంగా ఇలారోజుకు వేలల్లో – నెలకు లక్షలల్లో – ఏడాదికి కోట్లల్లో ఈ దోపిడీ జరుగుతోందని ఆయన తెలిపారు. సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో





మునిగిపోయి వారి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు.అంతే కాకుండా వైన్స్ యజమానులు, లీజు కు తీసుకున్న మద్యం దళారులు భారీ వాహనాలలో అధికారుల కంటే ఎక్కువ స్థాయిలో బెల్ట్ షాప్ ల వద్దకు వచ్చి ఆకస్మిక తనిఖీల పేరుతో సోదాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఈ సోదాల్లో ఆయా బెల్ట్ షాప్ లలో విక్రయిస్తున్న మద్యం సీసాలు మావేనా ....! కాదా....! అని నిర్ధారించుకుంటూ ఒకవేళ ఎవరి వద్దనైనా ఇతర ప్రాంతాల నుండి తెచ్చిన మద్యం సీసాలు దొరికితే సంబంధిత అధికారులకు పట్టించి తగు చర్యలు కూడా తీసుకుంటామని బెదిరింపులకు, భయ భ్రాంతులకు, ఇతర విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని బెల్టు షాప్ దారులు వాపోతున్నట్లు చుక్క గంగారెడ్డి వివరించారు. అనధికారికంగా ప్రైవేట్ వ్యక్తులు భారీ వాహనాలలో వచ్చి నిర్వహించే ఈ తనిఖీలతో ఆయా గ్రామాల ప్రజలు కూడా తీవ్ర భయాందోళనలకు గురి కావడం జరుగుతుందన్నారు. ఈ వైన్స్ ద్వారా లభించే మద్యం కు, ఇతర ప్రాంతాల నుండి తెచ్చిన మద్యం కు నాణ్యతలో చాలా తేడా ఉంటుందని, గోపులాపూర్ వైన్స్ లో లభించే మద్యం మొత్తం కల్తీగా, నాసి రకంగా ఉంటుందని మద్యం ప్రియులు వాపోతున్నారని చుక్క గంగారెడ్డి పేర్కొన్నారు.నీతి – నిజాయితీగా, న్యాయంగా, ధర్మ బద్ధంగా కొనసాగుతున్న మాబుగ్గారం విడిసి, యండిసి ల న్యాయ పోరాటంకు అధికారులు సహకరించి బాధ్యులైన వారందరిపై తగు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని చుక్క గంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను, ఇతర ఉన్నతాధికారులను కోరారు. ఈ విలేఖరుల సమావేశంలో బుగ్గారం గ్రామ అభివృద్ధి కమిటి ఉపాధ్యక్షులు సుంకం ప్రశాంత్, కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దనవేని రాగన్న, సహాయ కార్యదర్శి కల్లెం నగేష్, మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులు దసర్తి పూర్ణ చందర్, యాదవ సంఘం అధ్యక్షులు పరుమాల సత్తయ్య, పరుమాల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## చుంచు వెంకటయ్యకి ఘన నివాళులు



**హసన్‌పర్తి, అక్టోబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట కు చెందిన దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ తండ్రి వెంకటయ్య ఇటివల అనారోగ్యం తో మృతి చెందగా సోమవారం దశ దినకర్మ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షులు సందెల రాజు, మరియు పలువురు హాజరై వెంకటయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆతని ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## ఊట్లపల్లి గ్రామంలో ఘనంగా ప్రజా నాయకుడు పొంగులేటి పుట్టినరోజు వేడుకలు



**అశ్వరావుపేట, అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం ఊట్లపల్లి గ్రామంలో శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు బాణసంచా కాల్చి కేకు కట్ చేసి అభినందనలు తెలిపారు. అటు పిమ్మట శ్రీనివాస్ రెడ్డి అభిమానులు పంచాయతీ పరిధిలో కోలాహలం సృష్టించారు. ఆయన అభిమానులు మనసా వాచా అభినందనలు తెలియజేస్తూ, ఆనందాలు వెల్లువిరిచేలా పుట్టినరోజును జరుపుకోవడం మహాభాగ్యంగా తమ సంతోషాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఊట్లపల్లి గ్రామపంచాయతీ ప్రజలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు జోషి, రామకృష్ణ,దుర్గారావు, సత్యనారాయణ, సాంబశివరావు, నవీన్, వాసు, మస్తాను, రామకృష్ణతదితరులు పాల్గొన్నారు.

## కొండాయి గ్రామ ప్రజల విన్నపం

**- కొండాయిలో మళ్ళీ ప్రారంభం అవుతున్న ఇసుక క్వారీ నిలిపివేయాలని**

**- గత సంవత్సరంలో నడిచిన ఇసుక క్వారీ వాళ బ్రిడ్జి కుంగిపోవడం జరిగింది**

**ములుగు జిల్లా, అక్టోబర్ 28 (పీసిడబ్ల్యూ న్యూస్):** ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామంలో సుమారుగా 200 వందల కుటుంబలు ఉంటాయి వల్ల జీవన ఆదాయం వ్యవసాయం మాత్రమే ఈ ఇసుక తీయడం వాళ కొండాయి గ్రామం లో ఉన్న రైతుల వ్యవసాయ భూములకు నష్టం జరిగే ప్రమాదం ఉంది అందే విధంగా గతంలో లాగా మళ్ళీ ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది అన్ని గ్రాయించిన గ్రామస్థులు ఇసుక క్వారీనీ ఆపడం కోసం ఐటిడిఏ పిఓ గారికి, మరియు తాసిల్దారి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కొండాయి గ్రామ ప్రజలు ఎస్టి ఎస్సి బిసి మైనారిటీలు మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.





# వరంగల్ పశ్చిమ అభివృద్ధిపై ఎమ్మెల్యే నాయిని సమీక్ష



**హనుమకొండ ప్రతినిధి: అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై కుడా కార్యాలయంలోని సమావేశ మందిరంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ,మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య,జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తనాజీ వాకాడేతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ ల వారిగా జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా చాలా వరకు పనులు పూర్తి కావచ్చాయని అధికారులు తెలియజేశారు. టెండర్ లు వేసి ఇంకా పనులను ప్రారంభించని కాంట్రాక్టర్లకు నోటీసులు అందించి మళ్ళీ పనులు చేయకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. పనులపై జరుగుతున్న జాప్యం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. భద్రకాళీ బండు పనులు దాదాపు పూర్తి కావచ్చునని తెలిపారు. బొంది వాగు పనులు కూడా జరుగుతున్నాయని తెలిపారు. పబ్లిక్ గార్డెన్స్ ఆవరణలో నిర్మించిన శంకు చుట్టూ వాహనాలు నిలిపి ఉండటం వలన చూపరులకు ఇబ్బందిగా ఉందని తక్షణమే స్థానిక వాహనాల యజమానులకు నోటీసులు ఇవ్వాలని, లేని పక్షంలో ట్రాఫిక్ పోలీస్ వారు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మహా నగరంలో ఉన్న మున్సిపల్ జవాన్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ లు స్థానికంగా ఉంటూ చాలా నిర్లక్ష్యం చేస్తున్నారని, వెంటనే పనిచేయని సానిటర్ ఇన్స్పెక్టర్ లను కానీ, జవాన్ లను కానీ పనుల నుంచి తొలగించాలని ఆదేశించారు. వార్డుల్లో పర్యటిస్తున్న క్రమంలో చాలా చోట్ల డ్రైన్ లు నిండి కనపడటం పట్ల సమావేశంలో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.కాజీపేట మార్కెట్, బాలసముద్రం ఎల్ఐసి పక్కన, పలు ప్రధాన కూడలిలా వద్ద చిరు వ్యాపారాలు కేటాయించిన స్థలాలలో కాకుండా రోడ్డు మీద వచ్చి వ్యాపారలు చేయడం పట్ల ట్రాఫిక్ కీ, ప్రజా రవాణాకు చాలా ఇబ్బందులు వస్తున్నాయని, సంబంధిత శాఖల అధికారులు పోలీస్ వారి సహాయంతో కేటాయించిన స్థలంలోనే వ్యాపారాలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్ట్రీట్ వెండర్ లను ఉపయోగించుకోకపోవడం చాలా దురదృష్టకరం అని, అందరికీ 15రోజుల నిర్ణీత సమయం తెలియజేసి సమస్య పరిస్కరించాలన్నారు. కాజిపేట్, సోమిడి, గోపాలపురం ప్రాంతాలలో చిన్నపాటి నీటి అసౌకర్యమ్ ఉందని వెంటనే పరిష్కరించాలని, రానున్న వేసవి కాలం నాటికి నగరంలో ఎక్కడ కూడ నీటి ఏద్ధడి లేకుండా చూడలని లేకేజీలు లేకుండా చూడాలని చిన్న చిన్న పనులను వేంటనే పరిష్కరించాలని తెలిపారు. ఉదృతంగా వ్యాప్తి చెందుతున్న కోతుల బెడద వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, కోతుల సంతతికి నివారణ చర్యలు చేపడుతూనే పట్టుకున్న లోతులను పరిసర ప్రాంతాల్లో కాకుండా సూదూర అడవి ప్రాంతాల్లో వదిలేలా చూడాలని తెలిపారు.కుక్కల బెడదా వలన కూడా చాలా వరకు సమస్యలు తలెత్తున్నాయని, కుక్కలకు ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ టీకాలు ఇవ్వాలని పట్టిన వాటిని పక్క కాలనీల్లో వదిలివేయడం వలన ఇబ్బందులు పెరుగుతున్నాయని,రెడ్ క్రాస్ వారితో సంప్రదించి వాటి నివారణ పై మరింత అధ్యయనం చేయాలాని తెలిపారు. నగరంలో ఇప్పటికే ఉన్న, నూతనంగా నిర్మాణాలు చేపడుతున్న షాపింగ్ కాంప్లెక్స్ లు, హాస్పిటల్ లలో మూత్ర విసర్జన శాలలు, పార్కింగ్ తప్పనిరిగా ఉండేలా అధికారులు ఆదేశాలు జారిచేయాలన్నారు. పార్కింగ్ ఇవ్వకుండా సెల్లార్ లలో వారి వ్యాపారలు కొనసాగిస్తూ పార్కింగ్ రోడ్డుపై వదిలేస్తున్నారని ఎమ్మెల్యే నాయిని అన్నారు. కాళోజి కళక్షేత్ర నామకరణ బోర్డులలో తెలుగు, ఇంగ్లిష్ లలో ఉన్నప్పటికి ఉర్దూ బోర్డు కూడా ఉండాలని తెలియజేశారు.శరవేంగంగా పరిణితి చెందుతున్న నేపథ్యంలో నగరంలోని పలు జంక్షన్ లలో ట్రాఫిక్ సిస్టం ఏర్పాటు చేయాలాని గోకుల్ జంక్షన్, పెగడపల్లి డబ్బాల ప్రాంతాలలో వెడల్పు కార్యక్రమం మున్సిపల్ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు కలిసి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పోలీస్, ట్రాఫిక్, ఇరిగేషన్, రోడ్ల భవనలు, విద్యుత్తు శాఖ,స్మార్ట్ సిటీ, మున్సిపల్ శాఖ,కుడా అధికారులు, దేవదాయ శాఖ తదితరులు పాల్గొన్నారు.

# పుల్ల వంశస్తులు అన్ని రంగాల్లో రాణించాలి

● Addl . DCP శోభన్ కుమార్ రిటైర్డ్ DSP సంజీవ్ రావు





**చిట్యాల, అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని వెంకట్రావు పల్లి (చిట్యాల) లో పుల్ల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన పుల్ల వంశస్థుల ఆత్మీయ సమ్మేళనం సమావేశానికి ముఖ్య అతిథులుగా Addl DCP శోభన్ కుమార్, రిటైర్డ్ డిఎస్పీ సంజీవ్ రావు లు హాజరైయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ..మా పుల్ల వంశస్తులు సామాజికంగా ఆర్థికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందక పోవడం బాధాకరమన్నారు. మనం విద్య యందు ద్రుష్టి పెట్టక పోవడం వల్లనే వెనుకబడి ఉండటానికి మూల కారణమని తెలిపారు. చదువడంతో భవిష్యత్ లో ఉద్యోగాలతో పాటు వివిధ రంగాలలో అభివృద్ధి చెందుతామని చెప్పారు. మీకు ఏదైన సమస్యలు ఉంటే సహకారం అందిస్తామని అన్నారు. చెడు అలవాట్లకు బానిసలు కావద్దని చెప్పారు. పుల్ల వంశస్తులు 43 గ్రామాల్లో ఉన్నారని చెప్పారు అందరం ఐకమత్యం తో కలిసి ఉండాలన్నారు మనమంతా ఐకమత్యం తో ఏదైన సాదించవచ్చన్నారు నవంబర్ 15 న ఉప్పల్ జరుగే పుల్ల వంశస్థుల ఆత్మీయ సమ్మేళనం సమావేశానికి అదిక సంఖ్యలో హాజరు కావాలని అన్నారు.ఈ సమావేశంలో రిటైర్డ్ టీచర్ పుల్ల ఎడ్వర్డ్, అడ్వకేట్ పుల్ల రాజు కుమార్, INTU కార్మిక నాయకుడు పుల్ల రమేష్, పుల్ల శాంతి కుమార్, HSO పుల్ల సాంబయ్య, AYS రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య, AYS జిల్లా అధ్యక్షుడు పుల్లా ప్రేమ్ సాగర్, ధర్మ సమాజ్ పార్టీ మండల నాయకులు పుల్ల అశోక్, పుల్ల రవితేజ, పుల్ల ప్రతాప్, సమ్మయ్య ,శైలేందర్, అశోక్ ,సదయ్య, ప్రదీప్, సుమన్, మరియు 100 మంది పుల్ల వంశస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మీడియా పాలసీని తీసుకురావాలి

● ఎన్‌యుజేఐ జాతీయ ఉపాధ్యక్షులు పురుషోత్తం నారగౌని



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా,ఆక్టోబర్ 28,(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వం మీడియా పాలసీని తీసుకురావాలని నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఇండియా) ఎన్ యు జే ఐ జాతీయ ఉపాధ్యక్షులు పురుషోత్తం నారగౌని డిమాండ్ చేశారు. సోమవారం వేములవాడ లోని మొదటి బైపాస్ రోడ్ లోని ఇండియా టీవీ కార్యాలయంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జేయు) రాజన్న సిరిసిల్ల జిల్లా సర్వ సభ్య సమావేశం జరిగింది సమావేశానికి టీఎస్ జేయు వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు కోడం కనకయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి టీఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, కోశాధికారి పాపని నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ జర్నలిస్టుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు సంక్షేమ పథకాలతో పాటు హెల్త్ కార్డులు, హౌసింగ్ సొసైటీలు, అక్రిడేషన్లు తదితర అంశాల విషయంలో రాష్ట్ర స్థాయిలో ఒక పాలసీని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి జర్నలిస్టుకు యజమాన్యాలు జీతాలు ఇవ్వాలని ఆయన కోరారు. మనకోసం మనం జనం కోసం మనంగా జర్నలిస్టులు పనిచేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ఒకే జర్నలిస్టు సంఘాన్ని కాకుండా రిజిస్టర్ అయిన అన్ని సంఘాలను గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వమే నేరుగా దరఖాస్తులు స్వీకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా కొల్లూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా జి. నరేష్, కోశాధికారిగా సిహెచ్ ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా జె. మల్లేశం, టీ. నరసింహ స్వామి, ఏ. శ్రీనివాస్, దూస రాజేందర్, సంయుక్త కార్యదర్శిగా సిహెచ్. దేవదాస్, ఎన్. రామకృష్ణ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా సిహెచ్. బాబు, కార్యవర్గ సభ్యులు ఆర్. రాంప్రసాద్, బి. సంజయ్, బి బాలకృష్ణ, కె. మల్లేష్, జి. గణేష్, చందు, సురేష్, నరేష్, సంతోష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన కొల్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా యూనియన్ జాతీయ రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మేలుకో యువత మేలుకో ప్రోగ్రాం




**గంగాధర, అక్టోబర్28(పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్ లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల గంగాధరలో యువత మేలుకో ప్రోగ్రాంను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎక్సైజ్ ఎస్సై వినయ్ భాస్కర్ గారు మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు పడకూడదని, చక్కని చదువులు చదివి తల్లిదండ్రులకు, సమాజానికి ఉపయోగపడాలని కోరారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడితే భవిష్యత్తు పాడవుతుందని శారీరక, మానసిక సమస్యలు తలెత్తుతాయని, భవిష్యత్ అంధకారంలోకి నెట్టబడుతుందని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సత్యనా రాంజనేయ గారు మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకూడదని ,నేటి పౌరులే రేపటి భారత భావి పౌరులని పేర్కొన్నారు. అలాంటి భావి భారత పౌరులు సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దబడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, ఎన్ ఎస్ ఎస్ పి.ఓ ఎల్ .సురేష్ అధ్యాపక బృందం గోపాల్ , ఇందూర, రాజ మహేందర్, రాజు, మహేశ్వర్ ,రాధాకృష్ణ, రాజు, దీపిక ,కళాశాల సిబ్బంది, సోషల్ వర్కర్ కవిత , ఎక్సైజ్ కానిస్టేబుల్స్ శ్రీలత, రమాదేవి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్ 6000లు పెంచి వెంటనే అమలు చేయాలి

● ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్

● ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర నూతన కమిటీ



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా,ఆక్టోబర్ 28,(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 25-26 తేదీల్లో ఎన్ పి ఆర్ డి ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర 4 వ మహాసభల్లో రాష్ట్రంలో వికలాంగులు ఎదురుకుంటున్న 18 రకాల సమస్యలపై తీర్మణాలు చేశామని అన్నారు.వికలాంగుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక పతకాన్ని ప్రవేశపెట్టాలని, నవంబర్ 4 నుండి రాష్ట్రంలో జరుగుతున్న కులగననలో వికలాంగుల వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయాలని డిమాండ్ చేశారు.నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్ అమలుతో పాటు స్థానిక సంస్థల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, ప్రమోషన్లలో రిజర్వేషన్స్ అమలు చేయాలని, ప్రయివేట్ సంస్థల్లో 5 శాతం ఉద్యోగాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.మహిళా వికలాంగులపై లైంగిక వేధింపులు అరికట్టాలని, వికలాంగులపై దాడులు, వేధింపులు అరికట్టెందుకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ, ప్రవేట్ విద్యా సంస్థల్లో వికలాంగులకు అడ్మిషన్స్ ఇవ్వాలని, ఉన్నత విద్యా సంస్థల్లో 5శాతం సీట్లు వికలాంగులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. స్వయం ఉపాధి రుణాల యూనిట్స్ సంఖ్య ప్రతి మండలానికి 50 కేటాయించాలని,ఎలాంటి ష్యూరిటీ లేకుండా 5 లక్షల వరకు రుణాలు ఇవ్వాలని. వికలాంగుల సంక్షేమ శాఖను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.వికలాంగుల చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి, వైకల్య ధ్రువీకరణ పత్రాలు పొందెందుకు 2016 ఆర్ పి డి చట్టానికి సవరణలు చేయాలనే గెజిట్ను రద్దు చేయాలి, వికలాంగుల కోసం ప్రత్యేక విద్యా పాలసీ ఏర్పాటు చేయాలి. లెప్రసీ వ్యాధి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి, మండల పునరావాస కేంద్రాల్లో పని చేస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి, మానసిక వికలాంగుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి, 21రకాల వైకాల్యలకు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి, సదరం స్లాట్ బుకింగ్లో ఉన్న సమస్యలు పరిష్కారం చేయలి, మహిళా వికలాంగుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి కడలి నాగలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యులు కె చెంద్రమోహన్, గుడ్డి బాలయ్య, సుల్తాన్ రమేష్, జంగటి మల్లయ్య, వెంకటయ్య లు పాల్గొన్నారు.

# వైల్డ్ ELK లెదర్స్ షాపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటీ రెడ్డి నరేందర్ రెడ్డి






**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లాలోని కోర్టు సర్కిల్ లో గల రెడ్డి కాంప్లెక్స్ లో వైల్డ్ ELK లెదర్స్ షాపు ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సుడా చైర్మన్ కోమటీ రెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని ఈ షాపును రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు, వైల్డ్ ELK లెదర్స్ షాపు యజమాని అబ్దుల్ వహీద్ షాపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వారికి మర్యాద పూర్వకంగా ఆహ్వానించి స్వాగతం పలికారు.

# ఎమ్మెల్యే గంగులను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు



**కరీంనగర్, అక్టోబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ను, కరీంనగర్లోని ఆయన నివాసంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిలు సోమవారం పరామర్శించారు. గంగుల తల్లి లక్ష్మీ నరసమ్మ అనారోగ్యంతో ఇటీవల పరమపదించిన నేపథ్యంలో గంగులను వారి కుటుంబ సభ్యులను కలసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దివంగత గంగుల తల్లి లక్ష్మీ నర్సమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర (గాయత్రి రవి), మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మేయర్ సునీల్ రావు తదితరులు ఉన్నారు.

# ఇసుక లారీ ఢీకొని మహిళ మృతి

**మంథని,అక్టోబర్ 28(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇసుక లారీ ఢీకొని మహిళ మృతి చెందిన ఘటన పెద్దపల్లి జిల్లా మంథని పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామానికి చెందిన సెగ్గెం శైలజ తన భర్త పిల్లలతో మంథని కి వచ్చి పని ముగించుకుని తిరిగి తమ స్వగ్రామమైన అడవి సోమనపల్లికి గ్రామానికి వెళ్తుండగా ఎర్రగండి సమీపంలో అడవి సోమనపల్లి నుండి హైదరాబాదుకు ఇసుకను తరలిస్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది.దీంతో సెగ్గెం శైలజ అనే మహిళ సంఘటన స్థలంలోనే మృతి చెందగా ఆమె భర్త పిల్లలకు తీవ్ర గాయాల య్యాయి.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఇసుక లారీలతో ఇంకా ఎన్ని ప్రాణాలు గాల్లో కలుస్తాయి. అనేది చర్చకు రాని విషయం. ఇసుక లారీలపై ఎటువంటి నిర్వహణ,నియంత్రణపై అడ్డు అదుపు లేకుండా పర్యవేక్షణ కరువై ప్రభుత్వ యంత్రాంగం నివ్వెర పోయి చూస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడు తుందని అడవి సోమనపల్లి గ్రామ ప్రజలు ప్రభుత్వ యంత్రాంగంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటనతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# వర్ధిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు...!

- ఊరువాడ పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు
- బైక్ ర్యాలీలతో హెూరెత్తిన ఉమ్మడి ఖమ్మంజిల్లా
- రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాల నిర్వహణ
- కొత్తగూడెం జిల్లా కేంద్రంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం
- ముగింపు రోజు విజేతలకు పొంగులేటి చేతుల మీదుగా బహుమతుల పంపిణీ



**ఖమ్మం, అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** వర్ధిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు.... తరించే నీవాళ్లు... స్మరిస్తూ అయినోళ్లు... నేలతల్లి గొంతుఎత్తి పల్లెలన్నీ పళవించి తెలిపినాయి నీకూ ఈ క్షణం జన్మదిన శుభాకాంక్షలే అంటూ ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఊరువాడ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. పొంగులేటి అభిమానులు బైక్ ర్యాలీలతో ఉమ్మడి ఖమ్మంజిల్లాను హెూరెత్తించారు. పురవీధులన్నీ శీనన్న కటౌట్లు, ప్లెక్సీలు, భారీ హెర్డింగ్ లతో నిండిపోయాయి. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ప్రతి పల్లెల్లో శీనన్న పుట్టిన రోజు వేడుకల కోలాహలమే కనిపించింది. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పొంగులేటి శీనన్న పిలుపు మేరకు ఆయన అభిమానులు, కాంగ్రెస్ నేతలంతా సమాజ, సామాజిక కార్యక్రమాల్లోనే నిమగ్నమయ్యారు. **ఖమ్మం, కూసునుంచి క్యాంపు కార్యాలయాల్లో....** మంత్రి పొంగులేటి ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో పుట్టినరోజు సంబురాలు అంబరాన్నంటాయి. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మద్దినేని బేబి స్వర్ణకుమారి, బాణోతు విజయబాయి, గుమ్మా రోశయ్య, హరినాథబాబు, కల్లెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లా రెడ్డి, కొప్పుల అశోక్, కొంగర జ్యోతిర్మయి, కీసర పద్మజా రెడ్డి, కర్లపూడి భద్రకాళి, పంతులు నాయక్, భీమనాథుల అశోక్ రెడ్డి, లింగాల రవికుమార్, గురుప్రసాద్, మియాభాయ్, కిలారు మనోహర్, ఉమ్మినేని కృష్ణ, కానుగుల రాధాకృష్ణ, మద్ది కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సహా వందలాది మంది పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ జెండా ఊపి దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో దుంపల రవికుమార్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. **ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో** శీనన్న పుట్టిన రోజు సంబురాలను కోలాహలంగా నిర్వహించారు. రామన్నపేటలో బండి మనోజ్ ఆధ్వర్యంలో బొమ్మస్వామి గుడి వద్ద రక్తదాన శిబిరాన్ని, దానవాయిగూడెంలో చల్లా కృష్ణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఖమ్మం కైకొండాయిగూడెంలో నాగటి ఉపేందర్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు, రక్తదాన శిబిరాలను చేపట్టారు. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డులో సురేష్ నాయక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని, రాజీవ్ గృహకల్పలో రూరల్ మండల కమిటీ, పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా మిషనరీ చారిటీలో అన్నదాన కార్యక్రమం జరిపారు. ఖమ్మంలోని జీవన సంధ్యా వృద్ధాశ్రమం, అన్నం ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. బోనకల్, ముదిగొండ మండలాల్లోనూ అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. కల్లూరు మండలం నారాయణపురంలో పొంగులేటి నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు వస్త్రాల పంపిణీ, పేద విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అదేవిధంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. పోటీల ముగింపు రోజున విజేతలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేయనున్నట్లు నిర్వహకులు తెలిపారు.

# బీసీ గురుకులాలలో మెరుగైన సదుపాయాలు: మంత్రి పొన్నం

- కొత్తగా 8 సివోఈలు
- యూనిఫామ్ తో పాటుగా రెండు జతల నైట్ డ్రెస్సులు
- 104 స్కూల్ లలో ఆరో ప్లాంట్లు
- సోలార్ వాటర్ హీటర్స్
- ఒకేషనల్ కోర్సుల సంఖ్య పెంపు
- ఎన్ సిసి, ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఏర్పాటు
- ఆటలు పోటీలు , కల్చరల్ కార్నివాల్ నిర్వహణ
- గురుకులతో పాటు ప్రభుత్వ జూనియర్ ,డిగ్రీ కాలేజీలను స్కిల్ యూనివర్శిటీతో కలిసి స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు ఏర్పాటు చేసేలా ప్రణాళిక..
- బోర్డ్ గవర్నర్స్ మీటింగ్‌లో కీలక నిర్ణయాలు



**హైదరాబాద్,అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** గురుకుల విద్యా సంస్థలలో విద్యార్థులకు మెరుగైన సదుపాయాలతో పాటు సమగ్ర వికాస కోసం కృషి చేయాలని బిసీ సంక్షేమ శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఎంజేపి రెసిడెన్షియల్ స్కూల్స్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ అధికారులతో సెక్రటేరియట్ లో తమ ఛాంబర్ లో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గత 4 బోర్డు ఆఫ్ గవర్నెన్స్ లో తీసుకున్న నిర్ణయాల్లో అమలు అయినా పనులు పెండింగ్ పనుల పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరా తీశారు. క్షేత్ర స్థాయిలో సమస్యల పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. బీసీ విద్యార్థుల కు మెరుగైన విద్య అవకాశాలు కల్పించేలా ప్రస్తుతము ఉన్న రెండు సీఈఓ ల సంఖ్యను పదికి పెంచుతున్నట్లుగా మంత్రిగారు చెప్పారు. ఐఐటి , ఎన్ఐటి,నీట్ లో ఇచ్చే శిక్షణను మరింత అందించేలా ఇది ఉపయోగపడనుంది. ప్రస్తుతం విద్యార్థులకు ఇస్తున్న రెండు స్కూల్ డ్రెస్సులు, ఒక స్పోర్ట్స్ డ్రెస్ తో పాటుగా రెండు నైట్ డ్రెస్సులు కూడా ఇవ్వాలని గవర్నర్స్ మీటింగ్ లో ఆమోదించారు. 90 ప్రాంతాలలో ఉన్న 104 గురుకుల విద్యాసంస్థలలో ఆర్ ఓ ప్లాంట్స్ , ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రతి గురుకుల విద్యాసంస్థల్లో సోలార్ వాటర్ హీటర్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. విద్యార్థుల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని హైజేనిక్ కిచెన్ తో పాటుగా స్కూల్ ఆవరణలో పరిశుభ్రత పాటించాలని మంత్రిగారు సూచించారు. గురుకుల విద్యా సంస్థలలో 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులు నవోదయ మాదిరి నేరుగా ఇంటర్ లోకి చేరేందుకు అనుమతించారు. ఇంటర్మీడియట్ బోర్డుతో అనుసంధానం చేసుకొని విద్యార్థులకు ఉపాధి కల్పించేలా అనేక వృత్తి విద్య కోర్సులను ప్రారంభించాలని మంత్రిగారు సూచించారు. డిగ్రీ కాలేజీలో పనిచేస్తున్న అధ్యాపకులకు సర్వీస్ రూల్స్ ను వర్తింప చేయాలని మీటింగ్ లో నిర్ణయించారు. వచ్చే వంద రోజుల తరువాత జరిగే సమావేశంలో సర్వీస్ రూల్స్ ఆమోదించుకోవాలని సూచించారు. అన్ని గురుకులాల్లో బుష్ క్లియరెన్స్ చేయాలని ఆదేశించారు. తెల్ల ఉసిరి పెంచితే పాములు రాకుండా ఉంటాయని వాటిని పెంచాలని తెలిపారు. విద్యార్థులకు క్రీడలపై మరింత దృష్టి సారించాలనీ సూచించారు. కల్చరల్ యాక్టివిటీస్,ఇన్నోవేటివ్ ప్రోగ్రామ్స్ మరింత శ్రద్ధ వహించాలని సూచించారు. రెసిడెన్షియల్ స్కూల్స్ కి ఇన్ఫ్రాస్ట్రక్చర్ అత్యవసరమైనవి పూర్తి చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం ఆదేశించారు. డ్రింకింగ్ వాటర్ ఆర్వోస్ ప్లాంట్ లు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గురుకులాల్లో కిచెన్ ల పై ఒక నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. వాష్ రూం లో ఉన్న సమస్యలు పూర్తి చేయాలని సూచించారు ఇప్పటికే అద్దె భవనాలకు 50 శాతం అద్దె చెల్లింపు పూర్తి అయినందున నవంబర్ 15 లోపు రిపేర్లు పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని గురుకులాల్లో nss ,ncc రెడ్ క్రాస్,స్కౌట్స్ అండ్ గైడ్స్ పై విద్యార్థులకు అమలు చేయాలని గత సమావేశంలో తీర్మానం చేసుకున్నందున ప్రోగ్రెస్ పై అడిగి తెలుసుకున్నారు. బాలికలకు శారీరక మార్పులు , మానసిక పరిస్థితులపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం ఐఏఎస్ ఎంజెపి స్కూల్ సెక్రెటరీ బడుగు సైదులు ఐఎఫ్ఎస్, జాయింట్ సెక్రెటరీ తిరుపతి, మద్దిలేటి, విద్యాశాఖ ఉన్నతాధికారులు ఫైనాన్స్ డిపార్ట్మెంట్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అందరు రక్తదానం చేయండి ప్రాణ దాతలుగా నిలవండి: పోలీస్ కమిషనర్....

- పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో మెగా రక్తదాన శిబిరం...

**పెద్దపల్లి,అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** పోలీస్ అమరవీరుల వారోత్సవాల (ఫ్లాగ్ డే) సందర్భంగా పెద్దపల్లి సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ వారి సహకారంతో పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో రక్తదానం శిభిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికిశిబిరాన్ని ముఖ్య అతిధిగా పోలీస్ కమిషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి హాజరై పోలీస్ అధికారులతో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. అమరవీర జవానులను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31 వరకు పోలీస్ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా కమీషనరేట్ పరిధిలో రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు. రక్తదానం చేయడానికి అందరూ ముందుకు రావాలని ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసే ప్రాణ దాతలుగా మారాలని అన్నారు. అన్నిటికంటే గొప్పదానమైన రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడాలని సూచించారు. సకాలంలో రక్తం అందించలేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయ్యారని రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చని అన్నారు. రక్తదానం ఇవ్వడానికి వాలంటరీగా వచ్చిన వారి అందరిని సీపీ అభినందనలు తెలిపారు. శిబిరంలో పోలీసులతో పాటు స్థానిక యువత 400 మంది పాల్గొని ఉత్సాహంగా రక్తదానం చేయడానికి రావడం ఎంతో అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. సీపీ రక్తదానం చేసిన వారికి సర్టిఫికేట్లను అందజేశారు. పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్., పెద్దపల్లి ఏసిపి కృష్ణ, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, పెద్దపెల్లి సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు సిబ్బంది, లయన్స్ క్లబ్ మెంబర్స్ పాల్గొన్నారు.



## నేడు కౌన్సిల్ సమావేశం

**ప్రొద్దుటూరు టౌన్,అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రొద్దుటూరు పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశం మంగళవారం ఉదయం 10:30 గంటలకు మునిసిపల్ ఆఫీస్ లోని కౌన్సిల్ హాల్ నందు జరుగుతుందని మునిసిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మిదేవి నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో అజెండా లోని అంశాలపై ప్రధానంగా చర్చ జరుగుతుందని వివరించారు. కావున కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ మెంబర్స్, అధికారులు, సిబ్బంది విధిగా హాజరు కావాలని సూచించారు.

## రేపు అగస్త్యేశ్వరాలయంలో రుద్రహెూమం

**ప్రొద్దుటూరు,అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** అగస్త్యేశ్వర ఆలయంలో బుధవారం మాస శివరాత్రి సందర్భంగా రుద్రహెూమం, సాయంత్రం ఐదు గంటలకు శివ పార్వతుల కల్యాణము జరుగుతుందని ఆలయ ఈ.ఒ కే.రామచంద్రాచార్యులు, ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భక్తులు పాల్గొని స్వామి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు.

## గుంతకల్లు తహసీల్దార్ కార్యాలయానికి ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేట్ గుర్తింపు

**అనంతపురం ,అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** గుంతకల్లు మండల తహసీల్దార్ కార్యాలయానికి ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేట్ గుర్తింపు లభించింది. గుంతకల్లు పట్టణంలోని టిటిడి కళ్యాణ మండపంలో సోమవారం గుంతకల్లు తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేట్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి చేతులమీదుగా తహసీల్దార్ రమాదేవికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేట్ గుర్తింపు లభించడం ఎంతో గొప్ప విషయం అని పేర్కొన్నారు. ఇందుకు బాగా పని చేసిన తహసిల్దార్ కార్యాలయం సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఏ ప్రభుత్వ కార్యాలయానికైనా అయినా ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేట్ ను పొందాలంటే 39 రకాల ప్రమాణాలు అవసరం అవుతుండగా, ఐఎస్ఓ ప్రతినిధులు వచ్చి అన్ని రకాల ప్రమాణాలు ఉన్నాయని హైదరాబాదులోని గ్లోబల్ మేనేజ్మెంట్ సర్టిఫికేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు గుంతకల్లు తహసిల్దార్ కార్యాలయానికి ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేట్ ను అందించడం జరిగిందని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆర్డీఓ ఎబివివిఎస్బి శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ నారాయణస్వామి, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ షేక్షావలి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్ పాల్గొన్నారు.

## అనంత నూతన జిల్లా విద్యాధికారిగా ప్రసాద్ బాబు బాధ్యతల స్వీకరణ

**- అన్నమయ్య జిల్లా నుంచి అనంతకు బదిలీ**

**ఉరవకొండ, అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):-** అనంతపురం జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా ప్రసాద్ బాబు బాధ్యతలు స్వీకరించారు. అన్నమయ్య జిల్లా నుంచి అనంత జిల్లాకు ప్రసాద్ బాబు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న వరలక్ష్మి చిత్తూరు జిల్లాకు బదిలీపై వెళ్లిందిగతంలో ప్రసాద్ బాబు డి ఈ ఓ కార్యాలయంలో సూపర్డెంట్ గా పనిచేసిన అనుభవం ఉంది. దీంతో ఆయనకు జిల్లాపై మంచి పట్టు ఉంది. ఉపాధ్యాయ సమస్యలు, బోధనేతర సిబ్బంది సమస్యలు, ప్రైవేట్ స్కూల్ ల యజమాన్య సమస్యలు సాధనకు కృషి చేస్తారని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆడ్వాన్స్డ్ డేటా స్ట్రక్చర్ అండ్ అల్గరిధమ్స్ అనే అంశంపై గెస్ట్ లెక్చర్

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్థానిక సాయి రాజేశ్వరీ ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఎన్ఐటి వరంగల్ సిఎస్ఈ ఇంజనీరింగ్ కళాశాల నందు డిపార్టుమెంట్ ప్రొఫెసర్ పి. వెంకట సుబ్బారెడ్డి విద్యార్థులకు ఆడ్వాన్సుడ్ డేటా స్ట్రక్చర్ అండ్ అల్గరిథమ్స్ అనే అంశంపై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ రియల్ వరల్డ్ ప్రాబ్లమ్స్ పరిష్కరించడానికి మెలకువలు, రీసర్స్ ఒరియంటెడ్ గా ఈ అల్గారిథమ్స్ ఎలా ఉపయోగపడతాయి, ప్రాక్టికల్స్/ మాథమ్యాటికల్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ వేరియస్ అడ్వాసుడ్ డేటా స్ట్రక్చర్స్ గురించి వివరంగా తెలియజేశారు.